DD9 వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, ఫిబ్రవరి 3, 2026

## ములుగు టౌన్ మాస్టర్ ప్లాన్

- రూ. 50 కోట్లతో పట్టణ అభివృద్ధి
- 20 వార్డులు కాంగ్రెస్సే గెలుపొందాలి
- కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉంది
- పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ
- మంత్రి సీతక్క

7 లో



## గిరిజన సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- అర్హులైన ప్రతి కుటుంబానికి పథకాలు అందాలి
- ఐటీడీఏ పీఓ బి. రాహుల్

8 లో

# తల్లులకు మొక్కులు.. తగ్గని భక్తులు



- మహాజాతర ముగిసినా కొనసాగుతున్న భక్తుల ప్రవాహం
- కిటకిటలాడుతున్న మేడారం బస్టాండ్
- బస్సెనుక బస్సు... బండెనుక బండి కట్టినట్లుగా రద్దీ
- ఒక బస్సు ఆగితే.. కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్
- పస్రా నుంచి తాడ్వాయి వరకు వాహనాల నిలువు
- జంపన్న వాగులో తగ్గని పుణ్యస్నానాలు

మేడారం మహాజాతర ముగిసినప్పటికీ భక్తుల రాక ఏమాత్రం తగ్గడం లేదు. దూర ప్రాంతాల నుంచి మొక్కులు తీర్చుకోవడానికి భక్తులు సీమల దారిలా తరలివస్తుండడం విశేషంగా మారింది. మహాజాతర సమయంలోనే భక్తుల రద్దీ ఉంటుందని భావించిన అధికారులు, ఇప్పుడు జాతర అనంతరం కూడా అదే స్థాయిలో జనసందోహం కొనసాగుతుండటంతో అప్రమత్తంగా ఉన్నారు. ఆర్టీసీ బస్సులు కిటకిటలాడుతున్నాయి. బండెనుక బండికట్టినట్లుగా బస్సెనుక బస్సు నడుస్తుండగా, ఒక బస్సు ఎక్కడైనా ఆగితే వెనుక ఉన్న వాహనాలు, బస్సులు కిలోమీటర్ల మేర నిలిచిపోతున్న పరిస్థితి నెలకొంది. పస్రా నుంచి తాడ్వాయి వరకు రోడ్డు మార్గంలో ట్రాఫిక్ జామ్‌లు కొనసాగుతున్నాయి. జంపన్నవాగులో భక్తుల పుణ్యస్నానాలు ఇంకా ఆగడం లేదు. నల్లాల కిందనే కాకుండా వాగులోకి దిగిపోయి భక్తులు నీటిలో మునిగి స్నానాలు చేస్తున్నారు.

ఏటూర్నాగారం క్రైమ్, (డిడి9 వార్త)

9 లో







## పాదచారుల భద్రతే లక్ష్యంగా స్కైవాక్ నిర్మాణం

- రాయదుర్గంటీ హబ్ మార్గంలో తొలి దశ స్కైవాక్ నిర్మాణ ప్రతిపాదనలు
- సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ఎం.రమేష్ ఐపీఎస్. నేతృత్వంలో అధికారుల బృందం

10 లో

## భద్రాద్రి పోలీసుల చాకచక్యం

- 20 నిమిషాల్లోనే భక్తురాలి పర్సు లభ్యం
- దర్శనానికి వచ్చి పర్సు పోగొట్టుకున్న మహిళ
- రంగంలోకి దిగి రికవరీ చేసిన ఎస్సైలు స్వప్న, సతీష్
- పోగొట్టుకున్న సొత్తును అప్పగించిన ఎస్సైలు స్వప్న, సతీష్
- పాన్ షాపుల్లో ఆకస్మిక తనిఖీలు.. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు



2 లో



4 లో

## మణుగూరు విద్యుత్ శాఖ అభివృద్ధిలో మరో కీలక ఘట్టం

- విద్యుత్ సంస్థ నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



# శిఖం భూమి అక్రమ ఆక్రమణపై ఫిర్యాదు

**గుండాల ఫిబ్రవరి 2 (డి డి 9 వార్త.)**

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో అక్రమంగా ఆక్రమించుకున్న మోద్గులకుంట శిఖం భూములను తక్షణమే స్వాధీనపర్చుకోవాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ ఖాసిం కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. అనంతరం ఆదివాసీ హక్కుల పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ.. మోద్గులకుంట శిఖం భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని దీనిపై రెవిన్యూ యంత్రాంగం సర్వే నిర్వహించి ఆ ప్రభుత్వ భూమిని తక్షణమే స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆదివాసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పూనెం శ్రీను, తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతా వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు వజ్జా ఎర్రయ్య, ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు వీసీ దొర తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం

- **పకడ్బందీగా నిర్వహణ – డీఐఈఓ వెంకటేశ్వరరావు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 2 (డిడి9 వార్త)**

జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ కార్యాలయం ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్ ప్రాక్టికల్ పరీక్షలు సోమవారం నుంచి జిల్లా వ్యాప్తంగా ప్రారంభమయ్యాయి. జిల్లాలో ఏర్పాటు చేసిన వివిధ పరీక్షా కేంద్రాలలో ప్రాక్టికల్ పరీక్షలను ప్రశాంతంగా, పారదర్శకంగా, క్రమశిక్షణతో నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు.

సోమవారం ఉదయం సెషన్‌లో జనరల్ కోర్స్‌లో 974 మందికి గాను 948 మంది విద్యార్థులు హాజరుకాగా 26 మంది గైర్హాజరయ్యారు. వొకేషనల్ కోర్స్‌లో 1,381 మందికి గాను 1,324 మంది పరీక్షలకు హాజరుకాగా 57 మంది గైర్హాజరయ్యారు. మొత్తం 2,365 మందికి గాను 2,182 మంది విద్యార్థులు హాజరై 83 మంది గైర్హాజరైనట్లు వెల్లడించారు.

మధ్యాహ్నం సెషన్‌లో జనరల్ కోర్స్‌లో 703 మందికి గాను 685 మంది హాజరుకాగా 17 మంది గైర్హాజరయ్యారు. వొకేషనల్ కోర్స్‌లో 1,362 మందికి గాను 1,296 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరై 66 మంది గైర్హాజరయ్యారు. మొత్తం 2,065 మందికి గాను 1,982 మంది విద్యార్థులు హాజరై 83 మంది గైర్హాజరైనట్లు తెలిపారు.

ప్రాక్టికల్ పరీక్షల ప్రారంభ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు మణుగూరు, ఎడులబయ్యారం, భద్రాచలం ప్రాంతాల్లోని ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్న కళాశాలలను సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. ల్యాబ్ సదుపాయాలు, హాజరు నమోదు విధానం, ప్రశ్నపత్రాల గోప్యత తదితర అంశాలను ఆయన సమగ్రంగా పరిశీలించి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం మరియు ఇంటర్మీడియట్ విద్యామండలి మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేస్తూ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కళాశాల యాజమాన్యాలు, పరీక్షా సిబ్బందికి సూచించారు.



# భద్రాద్రి పోలీసుల చాకచక్యం

- **20 నిమిషాల్లోనే భక్తురాలి పర్సు లభ్యం**
- **దర్శనానికి వచ్చి పర్సు పోగొట్టుకున్న మహిళ**
- **రంగంలోకి దిగి రికవరీ చేసిన ఎస్సైలు స్వప్న, సతీష్**
- **పోగొట్టుకున్న సొత్తును అప్పగించిన ఎస్సైలు స్వప్న, సతీష్**
- **పాన్ షాపుల్లో ఆకస్మిక తనిఖీలు.. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు**

**భద్రాచలం, ఫిబ్రవరి 02 డిడి9 వార్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం భద్రాచలంలో పోలీసులు తమ సమర్థతను చాటుకున్నారు. పోగొట్టుకున్న విలువైన పర్సును కేవలం 20 నిమిషాల వ్యవధిలోనే రికవరీ చేసి బాధితురాలికి అందజేశారు. ఘటన వివరాల్లోకి వెళ్తే: తూర్పుగోదావరి జిల్లా కడియం మండలానికి చెందిన గోనం పూర్ణ సాయి శ్రీలక్ష్మి అనే భక్తురాలు స్వామివారి దర్శనం కోసం భద్రాచలం వచ్చారు. ఈ క్రమంలో పవిత్ర గోదావరి నదిలో స్నానం ఆచరించేందుకు తన పర్సును తీరం వద్ద పెట్టి వెళ్లారు. తిరిగి వచ్చి చూసేసరికి పర్సు కనిపించకపోవడంతో ఆందోళనకు గురైన ఆమె వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తక్షణ స్పందన: బాధితురాలి ఫిర్యాదుపై తక్షణమే స్పందించిన పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఆధునిక సాంకేతికత, క్షేత్రస్థాయి విచారణతో కేవలం 20 నిమిషాల్లోనే పర్సును కనుగొన్నారు. పర్సులో ఉన్న రెండున్నర కాసుల బంగారం, నగదు, వ్యక్తిగత గుర్తింపు కార్డులు మరియు మోటరోలా C13 మొబైల్ ఫోన్‌ను భద్రంగా స్వాధీనం చేసుకున్నారు. పట్టణ ఎస్సైలు స్వప్న, సతీష్‌లు ఈ సొత్తును బాధితురాలికి అందజేశారు. పోయిన వస్తువులు ఇంత త్వరగా తిరిగి లభించడంతో బాధితురాలు పోలీసులకు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. పాన్ షాపులపై పోలీసుల 'మెరుపు' దాడులు అక్రమ మద్యం, గంజాయి చాక్లెట్లపై నిఘా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు: ఎస్సై హెచ్చరిక భద్రాచలం: పట్టణంలోని పలు పాన్ షాపులపై భద్రాచలం పోలీసులు సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎస్సైలు స్వప్న, శ్యాం ప్రసాద్ నేతృత్వంలో ఈ దాడులు జరిగాయి. పాన్ షాపుల ముసుగులో అక్రమ మద్యం, గంజాయి చాక్లెట్లు, నిషేధిత గుట్కా వంటి మత్తు పదార్థాలు విక్రయిస్తున్నారనే పక్కా సమాచారంతో ఈ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సైలు మాట్లాడుతూ.. యువత భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాల విక్రయదారులపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. ఎవరైనా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కటకటాల పాలు కావాల్సిందేనని స్పష్టం చేశారు. సమాజంలో ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.



# అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుపై చర్యలు తీసుకోవాలి

- **గుండాల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**గుండాల ఫిబ్రవరి 2 (డి డి 9 వార్త)**

ఆదివారం రోజున తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుపై సిట్ విచారణ నిర్వహించిన సందర్భంగా పినపాక నియోజకవర్గంలో మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు మణుగూరు పట్టణ కేంద్రంలో నల్ల జెండాలతో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ పార్టీ నాయకులను ఉద్దేశిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేయడమే * కాకుండా వారు అధికారం లో కి వస్తే ఒక్కొక్కరి సంగతి చూస్తామని బెదిరించడం సరైన పద్ధతి కాదని ఒక గౌరవ హోదా అనుభవించిన రేగా కాంతారావు ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం సరికాదని, ఇది ప్రజాస్వామ్యం ఇక్కడ ప్రజల కోసం, ప్రజా అవసరాల కోసం, ప్రజా క్షేమం కోరే విధంగా నిరసన తెలిపే హక్కు ఎవరికైనా ఉంటుంది కానీ అది హద్దులో ఉండాలని పిఎస్ఆర్‌పివిఆర్ యువసేన కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ఎస్కె ఖదీర్ తెలియజేస్తూ స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ సైదా రావూఫ్ ని ఆశ్రయించి కాంగ్రెస్ పార్టీ నాయకులపై హత్యా బెదిరింపులు చేస్తూ, అప్రజాస్వామిక వ్యాఖ్యలు చేసినటువంటి మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పై చట్ట పరమైన చర్యలు చేపట్టి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు రక్షణ కల్పించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉమ్మడి గుండాల మండల ఏఎంసి డైరెక్టర్ ఊకే బుచ్చయ్య, సీనియర్ నాయకులు పొంబోయిన ముత్తయ్య, మండల నాయకులు వాంకుడోత్ బీకోజీ, వాంకుడోత్ రమేష్, ఊకే బాబురావు, ఎస్కె వాజీద్ పాషా, ఎస్కె ఖాసీం, అరెం నర్సింహారావు, పల్లపు రాజేష్, నూనావత్ రవి, సనప రాంబాబు, బానోత్ నరేందర్, గడ్డం రాజేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఏజెన్సీలో వలసవాదులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి

# ఆదివాసీ సంక్షేమ పరిషత్ డిమాండ్

**గుండాల, ఫిబ్రవరి 2 (డి డి 9 వార్త.)**

ఆదివాసీ సంక్షేమ పరిషత్ తెలంగాణ రాష్ట్ర కమిటీ గుండాల మండలం పర్యటనలో భాగంగా మండల అధ్యక్షులు పూనెం రమణబాబు అధ్యక్షతన మండల నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నైతం బాలు మాట్లాడుతూ.. ఏజెన్సీలో భూ బదలాయింపు 1/70 చట్టం ఉన్నప్పటికీ మండలంలో మైదాన ప్రాంత గిరిజనేతరులు వలసలు విపరీతంగా వస్తు ఇక్కడ భూములు అధిక ధరలకు కొనుగోలు చేస్తూ ఇక్కడే వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. ఈ విషయంలో అధికారులు చోద్యం చూడకుండా వారిపై ఎల్.టి. ఆర్ కేసులు పెట్టి సుమోటో కేసుగా పరిగణలోకి తీసుకోవాలని, గిరిజనేతరులు కొన్న భూములు ప్రభుత్వం హస్తగతం చేసుకోవాలి అని డిమాండ్ చేశారు. వలస వాదులకు ఓటు హక్కు కల్పిస్తే స్థానిక ఆదివాసులు మైనారిటీలో ఉంటారు. చట్టాలు కోల్పోయే ప్రమాదం ఉంది. అధికారులు వలస వాదులపైన చర్యలు తీసుకోకపోతే ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడి చేస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాఘబోయినగూడెం సర్పంచ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఈసాల సురేష్, రాష్ట్ర కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు వి.సి. దొర, జిల్లా ఉపాధ్యక్షులు బట్టు కనకరాజు, మండల కార్యదర్శులు గొగ్గెల సుధాకర్, జబ్బ సుదర్శన్, గోగ్గెలా శేఖర్, గొగ్గెల సూర్యనారాయణ, ముత్తాపురం సర్పంచ్ కల్తీ రాధ, బొర్ర కళ్యాణి, వీరభద్రం, మల్లయ్య, రామ నాధం పాల్గొన్నారు.



# గుడి స్థలం కబ్జాకు యత్నం...

**జనగామ. ఫిబ్రవరి 2 (డిడి 9 వార్త)**

రఘునాథపల్లి బస్టాండ్ సమీపంలో గల శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి జాతీయ రహదారికి ఆనుకొని ఉన్నది. ఇట్టి స్థలాన్ని కబ్జా కోరులు కాజేయటానికి యత్నిస్తున్నారు. వివరాల్లోకి వెళితే లింగాల రంగారెడ్డి కి అనేక ఎకరాల భూమి వివిధ గ్రామాలలో కలదు. అలాగే రఘునాథపల్లి లో కూడా బస్టాండ్ సమీపంలో 316 సర్వే నెంబర్ లో 16 గంటల భూమి కలదు. ఈ భూమిని ప్రజా అవసరాల నిమిత్తం వారు గ్రామానికి దానం చేశారు ఆ భూమిలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం మరియు బాల వికాస ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ ను గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేశారు. మిగతా కాళీ స్థలంలో ఎల్లమ్మ గుడి చుట్టూ జీవనోపాధి కొరకు నిరుపేదలు చిరు వ్యాపారాలను ఏర్పాటు చేసుకున్నారు వారు కూడా కొంతమేర శిస్తూ గుడి కమిటీ కి చెల్లిస్తున్నారు. ఇటీవల జాతీయ రహదారి వెడల్పుల్లో భాగంగా స్థల సేకరణలో బాధితులకు నష్టపరిహారం అందజేశారు. ఈ భూమికి సంబంధించిన నష్టపరిహారం కూడా సుమారు 38 లక్షల రూపాయలు శ్రీ రేణుక ఎల్లమ్మ మరియు ముత్యాలమ్మ గుడి సొసైటీ పేరు మీద డిపాజిట్ అయినవి. కావున ప్రభుత్వ నిబంధనల మేరకు ఈ భూమి రేణుక ఎల్లమ్మ మరియు ముత్యాలమ్మ గుడి సొసైటీ స్థలంగా పరిగణించబడింది. రోడ్డు వెడల్పులో గుడిని తొలగించి సెట్ బ్యాక్ అయి వచ్చిన పరిహారంతో నూతన గుడి నిర్మాణాన్ని కమిటీ చేపట్టింది.ఇటీవల గ్రామదేవతల పండుగల సందర్భంగా గుడి ఆవరణలో గల చిరు వ్యాపారులను పండుగలు జరిగే వరకు ఖాళీ చేయించారు. అనంతరం కమిటీ నిర్ణయం మేరకు మరల వారు నెలకు ఒక్కొక్కరికి 2500 రూపాయలు చొప్పున



కిరాయి చెల్లించుకుని తిరిగి యధా స్థానాలలో వ్యాపారం కొనసాగిస్తున్నారు.ఇట్టి రూపాయలను కూడా ధూప దీప నైవేద్యాలకు వాడుకునే విధంగా కమిటీ తీర్మానం చేసింది. కానీ కొందరు కబ్జా కోరులు ఇట్టి స్థలం అసలైన పట్టాదారులు మాకు పట్టా చేశారని తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి అట్టి స్థలంలో అక్రమ నిర్మాణానికి తెరలేపుతున్నారు. శనివారం అఖిల పక్షం ఆధ్వర్యంలో ఇట్టి స్థలంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. కబ్జా కోర్లు తమ ప్రయత్నాన్ని విరమించుకోకుంటే ప్రజా ఉద్యమానికి సిద్ధమవుతామని అఖిల పక్షం తరపున ఇ కార్యక్రమంలో సర్పంచ్ బొల్లం ఉమారాణి, మాజీ జడ్పీటీసీ బొల్లం అజేయ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

# మిషన్ 10th క్లాస్'తో 2.2 కోట్లకు చేరువైన విద్యా సేవలు

**జనగామ. ఫిబ్రవరి 2(డిడి 9 వార్త)**

చదువుకో తెలంగాణ బాగా చదవండి తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని చేపట్టిన 'మిషన్ 10వ తరగతి' కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులకు ఉచితంగా బోధన అందించడంతో పాటు, మొత్తం రూ. 2.2 కోట్ల విలువైన విద్యా సేవలు అందించినట్లు నిర్వాహకులు తెలిపారు.




ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులతో పాటు వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన బోధన, పరీక్షలపై ప్రత్యేక దృష్టి, మోడల్ ప్రశ్నాపత్రాలు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా శిక్షణ అందిస్తున్నారు. ముఖ్యంగా 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులను మానసికంగా, విద్యాపరంగా సిద్ధం చేయడమే లక్ష్యంగా ఈ మిషన్ పనిచేస్తోంది. ఇప్పటివరకు 612 మండలాల్లో ఈ కార్యక్రమం అమలవుతుండగా, వేలాది మంది విద్యార్థులు లబ్ధి పొందుతున్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో మొట్టమొదటి బహుమతి పొందిన వారికి 5 లక్షలు నగదు బహుమనం, రెండవ స్థానాన్ని పొందిన వారికి 3 లక్షల నగదు బహుమానం, ప్రతి జిల్లా టాపరుకు 2 లక్షల నరుదు వర్మాణం 119 నియోజకవర్గంలో ప్రతి నియోజకవర్గ టాపర్ కు 1 లక్ష నగదు బహుమానం, 612 మండలాలలో ప్రథమ స్థానాన్ని పొందిన ప్రతి విద్యార్థికీ 10 వేలు నగదు బహుమానం నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మద్దతు అందించడం విశేషం. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సోషల్ మీడియాలో ఈ కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ, ఇది రాష్ట్ర విద్యా రంగానికి దిశానిర్దేశం చేసే కార్యక్రమమని జనగామ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సు మేనేజర్ భూక్యా సురేష్, నల్ల నవీన్ కరపత్రాలను విడుదల చేశారు.

## భక్తి ప్రపత్తులతో ఘనంగా నిర్వహించిన

# శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవం..

- **ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.**
- **అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డించిన ఎమ్మెల్యే..**

**మణుగూరు.ఫిబ్రవరి 2 (డి డి 9వార్త)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, బయ్యారం గ్రామంలోని శ్రీ షిర్డీ సాయిబాబ ఆలయం 13 వ వార్షికోత్సవాన్ని సోమవారం నాడు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.వార్షికోత్సవం సందర్భంగా..ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు హాజరై ప్రత్యేక పూజలు చేశారు.నియోజకవర్గ ప్రజలందరూ సంతోషంగా, సుభిక్షంగా ఉండాలని మనస్ఫూర్తిగా సాయిబాబాను వేసుకున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు.అనంతరం ఆలయ కమిటీ,గ్రామస్థులు కలిసి ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించి,స్వయంగా భక్తులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో బయ్యారం గ్రామపంచాయతీ సర్పంచ్ వాగబోయిన. చందర్ రావు, ఉప సర్పంచ్ గంగిరెడ్డి. సందీప్ రెడ్డి,బండారి.సాంబశివరావు, అరె. నవీన్ కుమార్,కంది.సుబ్బారెడ్డి,గంగిరెడ్డి.వెంకటరెడ్డి,గంగిరెడ్డి.శ్రీనివాసరెడ్డి,గంగిరెడ్డి. సంజీవరెడ్డి, ఉడుముల.లక్ష్మారెడ్డి,తదితర ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆర్ఎస్ఎస్ సమావేశానికి హాజరైన గోపి రజక

- **తెలంగాణ నుంచి ఏకైక సంఘంగా టీఆర్ఆర్ఎస్ కు ఆహ్వానం**

**జనగామ. ఫిబ్రవరి 2(డిడి 9 వార్త)**

తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి చేస్తోన్న రాజీలేని పోరాటాలకు జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలనే లక్ష్యంతో టీఆర్ఆర్ఎస్ నిర్వహిస్తున్న ఉద్యమాలు, సేవా కార్యక్రమాలను గుర్తించి నాగపూర్‌లోని ఆర్ఎస్ఎస్ కేంద్ర కార్యాలయం మరియు హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయం నుండి గౌరవపూర్వక ఆహ్వానం అందింది ఈ ఆహ్వానం మేరకు రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక గారు ఆర్ఎస్ఎస్ ప్రతిష్టాత్మక సమావేశానికి 122026 ఆదివారం హెచ్ఐసిసి నోవాటెల్ హోటల్ , హైటెక్ సిటీలో ఏర్పాటు చేసిన సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్రం మొత్తం మీద కేవలం టీఆర్ఆర్ఎస్ సంఘానికి మాత్రమే ఈ ఆహ్వానం దక్కడం గమనార్హం ఈ సమావేశంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ గారు ముఖ్యఅతిథిగా పాల్గొని హిందుత్వం, సామాజిక అసమానతలు మరియు రిజర్వేషన్ల అంశాలపై లోతైన విశ్లేషణ చేశారు. సంఘ్ 100 ఏళ్ల ప్రయాణంలో స్వయం సేవకులు దేశానికి అందిస్తున్న సేవలను ఆయన కొనియాడారు. ఈ వేదిక ద్వారా గోపి రజక గారు మెమోరండం ద్వారా తమ సంఘం చేస్తున్న సామాజిక పోరాటాలను వివరించారు . టీఆర్ఆర్ఎస్ ను గౌరవించి ఆహ్వానించినందుకు ఆర్ఎస్ఎస్ కేంద్ర, రాష్ట్ర విభాగ్ ప్రముఖ్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రజక సామాజిక వర్గ అభ్యున్నతి కోసం విద్యా, ఉద్యోగ రంగాల్లో రావాల్సిన మార్పులపై ఈ సమావేశం ఒక కీలక వేదికగా నిలిచింది.




# మల్లూరు బీట్‌లో జెసిబి సీజ్ – RoFR భూమిలో అక్రమంగా చెట్లు తొలగింపు

**మంగపేట, ఫిబ్రవరి 02డీడీ 9 వార్త**

ములుగు జిల్లా, మంగపేట మండలం మల్లూరు బీట్ పరిధిలో శుక్రవారం అటవీ అధికారులు జెసిబిని సీజ్ చేశారు. మల్లూరు గ్రామానికి చెందిన వర్ష రాములు అనే వ్యక్తి తనకు కేటాయించబడిన RoFR (అటవీ హక్కుల చట్టం) భూమిలో ఉన్న చెట్లను జెసిబి సహాయంతో తొలగిస్తున్నట్లు అటవీ శాఖకు సమాచారం అందింది. సమాచారం అందుకున్న అటవీ అధికారులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని జెసిబిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆ జెసిబిని అటవీ కార్యాలయానికి తరలించి కస్టడీలో ఉంచారు. RoFR భూమిలో చెట్లను తొలగించడం అటవీ నిబంధనలకు విరుద్ధమని పేర్కొంటూ సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

RoFR భూములను సాగు చేసుకోవడానికి మాత్రమే అనుమతి ఉంటుందని, అందులో ఉన్న చెట్లను తొలగించడం లేదా భూమి స్వరూపాన్ని మార్చడం చట్టవిరుద్ధమని అటవీ అధికారులు స్పష్టం చేశారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## మంగపేట పోలీస్ స్టేషన్ పరిధిలో పోయిన మొబైల్ ఫోన్ తిరిగి అప్పగింత

**మంగపేట, ఫిబ్రవరి 02డీడీ 9వార్త**

మంగపేట, ములుగు జిల్లా: మంగపేట పోలీస్ స్టేషన్ పరిధిలో పోయిన ఒక మొబైల్ ఫోన్‌ను పోలీసులు విజయవంతంగా గుర్తించి, నిజమైన యజమానికి తిరిగి అప్పగించిన ఘటన చోటు చేసుకుంది. మల్లూర్ గ్రామానికి చెందిన ముత్తయ్య.ఎ అనే వ్యక్తి తన మొబైల్ ఫోన్‌ను 15122025 తేదీన కోల్పోయినట్లు మంగపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు నమోదు చేసిన అనంతరం, దర్యాప్తు అధికారి టి.వి.ఆర్. సూరి, సబ్-ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆధ్వర్యంలో కేసు విచారణ చేపట్టారు. ఈ కేసులో పోలీస్ స్టేషన్ స్థాయి CEIR ఆపరేటర్ ఎన్.సురేష్ (పీసీ నం.205) సాంకేతిక సహకారంతో మొబైల్ ఫోన్‌ను ట్రేస్ చేసి స్వాధీనం చేసుకున్నారు. అవసరమైన ధృవీకరణలు పూర్తి చేసిన తర్వాత, 02022026 తేదీన ఆ మొబైల్ ఫోన్‌ను నిజమైన యజమాని ముత్తయ్యకు అధికారికంగా అప్పగించారు. పోయిన మొబైల్ ఫోన్లను గుర్తించడంలో CEIR వ్యవస్థ ఎంతో ఉపయోగపడుతోందని పోలీసులు తెలిపారు. ప్రజలు తమ మొబైల్ ఫోన్లు పోయిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, అవసరమైన వివరాలు అందించాలని పోలీసులు సూచించారు.



## జిల్లా కలెక్టర్ ను కలిసిన టీఎన్జీవో స్ అధికారులు

- **జాతర విజయవంతంలో కలెక్టర్ దివాకర్ టీ ఎస్**
- **మేడారం జాతర సక్సెస్ కి మంత్రి సీతక్క ప్రత్యేక శ్రద్ధ**
- **టీఎన్జీవోస్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలురాజు**
- **టీఎన్జీవోస్ ములుగు జిల్లా కార్యదర్శి మేడి చైతన్య**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరను విజయవంతం చేసిన ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ దివాకర ను టీఎన్జీవోస్ యూనియన్ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వి. ఉదయ్ కుమార్ రెడ్డి అసోసియేట్ అధ్యక్షులు, ఏ కుమారస్వామి కోశాధికారి, టి. ప్రదీప్ ఉపాధ్యక్షులు, ఏం చంద్రశేఖర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, భాస్కర్, స్పోర్ట్స్ సెక్రటరీ, ఏ నరేష్ సిటీ యూనిట్ అధ్యక్షులు, ఏం విద్యాసాగర్ సిటీ యూనిట్ కార్యదర్శి, శ్రీవాణి, తేజస్విని, ప్రణయ్, ప్రనూష, సుప్రియ, బిందు, అరుణ్ కుమార్, రాజేష్, అభిషేక్ మొదలగు వారు పాల్గొన్నారు.





## మణుగూరు విద్యుత్ శాఖ అభివృద్ధిలో మరో కీలక ఘట్టం..

- **విద్యుత్ సంస్థ నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.**

**మణుగూరు. ఫిబ్రవరి 2 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు మండలం గుట్ట మల్లారం పంచాయతీ పరిధిలో రూ.50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన ఎలక్ట్రికల్ ఏడీ కార్యాలయ నూతన భవన ప్రారంభోత్సవం సోమవారం నాడు ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమంలో పినపాక శాసనసభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రజలకు నాణ్యమైన, వేగవంతమైన విద్యుత్ సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని తెలిపారు. ఈ ఎలక్ట్రికల్ ఏడీ కార్యాలయం ప్రారంభం కావడం ద్వారా మణుగూరు మండలం తో పాటు పరిసర గ్రామాల ప్రజలకు విద్యుత్ సమస్యల పరిష్కారం మరింత సులభతరం అవుతుందని అన్నారు. విద్యుత్ సంబంధిత ఫిర్యాదులు, పరిపాలనా పనులు ఇకపై స్థానికంగానే త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. అలాగే పినపాక నియోజకవర్గంలో అభివృద్ధి పనులు నిరంతరంగా కొనసాగుతున్నాయని, మౌలిక సదుపాయాల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఎమ్మెల్యే పాయం వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా రహదారులు, తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాల విస్తరణకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ఈ నూతన ఎలక్ట్రికల్ ఏడీ కార్యాలయం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందడంతో పాటు, విద్యుత్ శాఖ సిబ్బందికి కూడా సౌకర్యవంతమైన పని వాతావరణం ఏర్పడుతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖకు చెందిన ఉన్నతాధికారులు - సూపరింటెండెంట్ ఇంజినీర్ (ఎలక్ట్రిసిటీ) మహేందర్, డీఈ జీవన్ కుమార్, ఎస్ఏఓ శ్రీధర్, ఏడీఈ ఉమా మహేశ్వర్ రావు, ఏఏఓ సత్యనారాయణ,మండల అధ్యక్షులు పిరినాకి నవీన్ గారు,టౌన్ అధ్యక్షులు శివ సైదులు, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, 14 టైర్ యూనియన్ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, బొగ్గు ముఠా అధ్యక్షులు రాంబాబు, సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవ రావు, గుట్ట మల్లారం సర్పంచ్ కారం పూజిత, సమితి సింగారం ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, విప్పల సింగారం ఉపసర్పంచ్ గోరంట్ల కనకయ్య, వార్డు సభ్యులు కోలపిన్ని మానస, కృష్ణవేణి, సీనియర్ నాయకులు పోలమూరి రాజు, కుర్రం రవి, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## సీఎం కప్ పోటీలను సద్వినియోగం చేసుకోవాలి

- **మండల విద్యాధికారి వజ్జ తిరుపతి**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

యువతలో క్రీడా ప్రతిభను వెలికితీయడం, శారీరక దృఢత్వం, క్రీడాస్ఫూర్తిని పెంపొందించడం లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ పోటీలను విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలనీ మండల విద్యాధికారి వజ్జ తిరుపతి సూచించారు. ఈ మేరకు సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు.నేటి (మంగళవారం ) నుంచి సీఎం కప్ క్రీడా పోటీలను మండలంలోని మల్లంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీలను ఫిజికల్ డైరెక్టర్ శ్రీదేవి ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.మండలానికి చెందిన వ యువతి, యువకులు పాల్గొనవచ్చుననీ తెలిపారు. అథ్లెటిక్స్, ఆటల ద్వారా ప్రతిభ కనబరిచే క్రీడాకారులకు ఇది ఒక గొప్ప అవకాశం కావడంతో పాటు, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి తదుపరి స్థాయిలో పోటీ చేసే అవకాశం కూడా లభించుననీ సూచించారు. యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, అధిక సంఖ్యలో పాల్గొని సీఎం కప్ క్రీడల పోటీలను విజయవంతం చేయాలని కోరారు.



## 12 అవార్డులు సొంతం చేసుకున్న ములుగు లయన్స్ క్లబ్

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**




లయన్స్ ఇంటర్నేషనల్ 320 ఎఫ్ రెండవ రీజనల్ ప్రాంతీయ మహాసభ నిత్య బంకెట్ హాల్లో అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రొసీడింగ్ ఆఫీసర్ గా రీజినన్ చైర్ పర్సన్ లయన్ డాక్టర్ ఎం. పద్మజా దేవి అధ్యక్షతన జరిగింది.ముఖ్యఅతిథిగా మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రటరీ పరికిపండ్ల నరహరి పాల్గొని మాట్లాడారు.320ఎఫ్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య ప్రారంభించారు. రీజనల్ మీట్ కార్యక్రమంలో మూడు జోన్లలోని 10 క్లబ్ ల అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులతోపాటు సభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కలర్ ఫుల్ గా బ్యానర్ ప్రజెంటేషన్ ద్వారా వారి యొక్క సేవా కార్యక్రమాలను వివరించారు.రీజినల్ మీట్ లో ములుగు లైన్స్ క్లబ్ కు బెస్ట్ అధ్యక్షుడిగా లయన్ దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,బెస్ట్ కార్యదర్శిగా లయన్ చుంచు రమేష్,బెస్ట్ కోశాధికారిగా లయన్ ఆడెపు రాజులకు 12 అవార్డులు అందజేశారు. వీటితోపాటు ములుగు లయన్స్ క్లబ్ చేసిన కార్యక్రమాలకు తొమ్మిది అవార్డులు వరించాయి.ఫస్ట్ బెస్ట్ మెంబర్షిప్ గ్రోత్,బెస్ట్ క్యాలెండర్ ఈవెంట్స్,బెస్ట్ చైల్డ్ వూడ్ క్యాన్సల్,బెస్ట్ అవేర్నెస్,బెస్ట్ నీడ్ బేసిక్ ఆక్టివిటీ ,బెస్ట్ ఎన్విరాన్మెంట్, ఫస్ట్ బెస్ట్ స్క్రబ్ బుక్, బెస్ట్ ఫోటో ఎగ్జిబిషన్,ఫస్ట్ రీచ్డ్ అవార్డులను ముఖ్య అతిథుల చేతుల మీదుగా ములుగు లయన్స్ క్లబ్ సభ్యులు అందుకున్నారు. ఈ సందర్భంగా ములుగు లయన్స్ అధ్యక్షుడు దొంతి రెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ములుగు లైన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో అవార్డులు ఈరోజు వరించాయని,ఇక ముందు కూడా మేము మరింత బాధ్యతగా సేవా కార్యక్రమం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు లయన్స్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతిలో 100%ఫలితాలు సాధించాలి

- **డిఎన్ఆర్ ట్రస్టు సేవలు ప్రశంసనీయ కృషి**
- **జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. సిద్ధార్థ రెడ్డి**



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
ములుగు జిల్లా ములుగు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో, 02022026 తేదీన డివన్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో రూపొందించిన “విజయపథం - ఎస్ఎస్సి స్టడీ మెటీరియల్” ఉచిత పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. సిద్ధార్థ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా డీఈఓ సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ, ములుగు జిల్లాలో 2009 సంవత్సరం నుంచి నేటి వరకు డిఎన్ఆర్ ట్రస్టు అనేక విద్యా సంబంధ కార్యక్రమాలకు నిరంతరంగా మద్దతుగా నిలుస్తూ, ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడమే కాకుండా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నదని ప్రశంసించారు. ప్రత్యేకించి మారుమూల, వెనుకబడిన ములుగు జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ఇంగ్లీష్ మీడియం విద్యార్థుల అవసరాలను గుర్తించి, రాబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు రాష్ట్రస్థాయి విషయ నిపుణులు, రిసోర్స్ పర్సన్లతో రూపొందించిన ఈ స్టడీ మెటీరియల్ ఎంతో ఉపయోగకరమని తెలిపారు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్, గణితం, భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం మరియు సాంఘిక శాస్త్రం వంటి అన్ని సబ్జెక్టులను అధ్యాయాల వారీగా, పబ్లిక్ పరీక్షల నమూనాకు అనుగుణంగా రూపొందించిన ఈ మెటీరియల్‌ను ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు జిల్లా విద్యాశాఖ అమలు చేస్తున్న ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికకు అనుసంధానంగా వినియోగించుకుని, ములుగు జిల్లాను రాష్ట్రస్థాయిలో 100% ఉత్తీర్ణతతో పాటు గుణాత్మక మార్కుల్లో అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డిఎన్ఆర్ ట్రస్టు అధినేత దొడ్డ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ, “విద్యార్థులే దేశ భవిష్యత్తు. వారి భవితను తీర్చిదిద్దడమే మన ప్రధాన కర్తవ్యం” అనే నినాదంతో, విద్యాదానం మహాదానం అనే సంకల్పంతో గత 17 సంవత్సరాలుగా ములుగు జిల్లాలో గుణాత్మక విద్యాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు డా. కందాల రామయ్య సమన్వయంతో, రాష్ట్రంలోని వివిధ విషయ నిపుణులు మరియు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే రూపొందించిన ఈ స్టడీ మెటీరియల్, పదవ తరగతి విద్యార్థులు 100% ఉత్తీర్ణతకు మరియు అత్యుత్తమ ఫలితాలు సాధించుటకు దృహదాపడేలా ప్రత్యేకంగా రూపకల్పన చేయబడిందన్నారు. భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా ఈ మెటీరియల్‌ను పాఠశాల గ్రంథాలయాల్లో రిఫరెన్స్ మెటీరియల్‌గా భద్రపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసీఈబీ సెక్రటరీ సూర్యనారాయణ, పరీక్షల నియంత్రణ అధికారి వినోద్ కుమార్, ములుగు మండల విద్యాశాఖ అధికారి వజ్జ తిరుపతి, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు రాజు, శ్యాంసుందర్, సాంబయ్య, శ్రీనివాస్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రమేష్, పుష్ప, డిసీఈబీ అసిస్టెంట్ సెక్రటరీ విక్రమ్, సోషల్ రిసోర్స్ పర్సన్ నాగేశ్వర రావు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎరువుల పైన సబ్సిడీ తగ్గింపును వ్యతిరేకించండి

- **రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎండి అంజాద్ పాషా**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
ములుగు జిల్లా కేంద్రంలోని స్థానిక తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం బానోతు నారాయణ సింగ్ ములుగు మండల ఉపాధ్యక్షుడు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ములుగు జిల్లా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఎండి అంజాద్ పాషా హాజరై మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం నిండు పార్లమెంటులో ఆర్థిక బడ్జెట్లో వ్యవసాయ రంగానికి కీలకమైన ఎరువుల పైన 4.47% సబ్సిడీ తగ్గించడాన్ని ములుగు జిల్లా రైతాంగం వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. మూల్య నక్క పైన తాటిపండు పడ్డ చందంగా రైతులు వ్యవసాయ రంగం సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న సందర్భంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎరువుల పైన ఆహారం ఇంధనం పైన నాలుగు పాయింట్ 47 శాతాన్ని తగ్గించడం దుర్మార్గం అన్నారు. ఇప్పటికే వ్యవసాయ రంగానికి అవసరమయ్యే ఎరువులు పురుగుమందులు డీజిల్ మరియు కూలి రేట్లు పెరిగి అతివృష్టి అనావృష్టి గిట్టుబాటు ధర లేక నానా ఇబ్బందులు పడుతున్న సందర్భంలో ఎరువుల పైన సబ్సిడీ ఎత్తేయడం దుర్మార్గమని ఈ సబ్సిడీ తగ్గింపుకు వ్యతిరేకంగా రైతాంగం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు మండల ఉపాధ్యక్షులు బానోతు నారాయణ సింగ్ జేరిపోతుల. పైడి బాబు. భూక్య హనుమాన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల మనిషి – యువ నాయకత్వం

- **5వ డివిజన్ అభివృద్ధే లక్ష్యం : కాంగ్రెస్ అభ్యర్థి మాటూరి సత్యప్రసాద్ ధీమా**

**పెద్దపల్లి బ్యూరో, ఫిబ్రవరి 02 (డిడి9 వార్త):**
5వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థిగా బరిలో ఉన్న మాటూరి సత్యప్రసాద్ ఎన్నికల ప్రచారంలో దూకుడు చూపుతున్నారు. ప్రజల మధ్యే ఉండి, ప్రజల సమస్యలపై పోరాటం చేస్తూ ముందుకు సాగుతున్న యువ నాయకుడిగా ఆయనకు డివిజన్ వ్యాప్తంగా విస్తృత ఆదరణ లభిస్తోంది. గత 15 ఏళ్లుగా రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ అడుగుజాడల్లో నడుస్తూ పార్టీకి విధేయుడిగా, ప్రజలకు అంకితభావంతో సేవలందిస్తున్న సత్యప్రసాద్, 5వ డివిజన్ ప్రజల నమ్మకాన్ని సొంతం చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..., “ప్రజలే నా బలం, డివిజన్ ప్రజలే నా కుటుంబం. సమస్య ఏదైనా ఆలస్యం లేకుండా స్పందించి పరిష్కరించడం నా బాధ్యత. రాజ్ ఠాకూర్ అన్న గారి నమ్మకాన్ని నిలబెడుతూ 5వ డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతాను” అని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో చేయి గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను పిలుపునిచ్చారు.





# సెక్యూరిటీ గార్డులకు టార్చిలైట్లు, ఫైబర్ లాఠీలు పంపిణీ

**పెద్దపల్లి బ్యూరో, ఫిబ్రవరి 02 (డిడి9 వార్త):**
సింగరేణి ఆర్జీ వన్ ఎస్ అండ్ పి సి డిపార్ట్మెంట్‌లో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులకు టార్చిలైట్లు, ఫైబర్ లాఠీలు అర్జీ 1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ అందజేశారు. ఈ సౌకర్యాలు ఏఐటియుసి కృషి ఫలితంగా కల్పించినందుకు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు గుర్తింపు సంఘం ఏఐటియుసి డిపార్ట్మెంట్ కార్యదర్శి రెడ్డి వెంకట్ స్వామి తెలిపారు. సెక్యూరిటీ సిబ్బంది సమస్యల పరిష్కారానికి సహకరిస్తున్న ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డికి కూడా ఆయన ధన్యవాదాలు తెలిపారు.




# విద్యారంగానికి 'మొండిచేయి'.. బడ్జెట్‌లో విద్యా రంగానికి తీవ్ర అన్యాయం

- **రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్న కేంద్రం**
- **కార్పొరేటీకరణ కోసమే నిధుల కోత -- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్**

**భద్రాచలం, ఫిబ్రవరి 2 ( డిడి9 వార్త )**
2026-27 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయింపులు తీవ్ర నిరాశ కలిగిస్తున్నాయని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్ విమర్శించారు. భద్రాచలంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మొత్తం కేంద్ర బడ్జెట్‌లో విద్యకు కేవలం 2.6 శాతం మాత్రమే కేటాయించడం దేశ భవిష్యత్తును నిర్లక్ష్యం చేయడమేనని అన్నారు. జీడీపీలో 6 శాతం విద్యకు ఖర్చు చేయాలనే లక్ష్యానికి ఈ బడ్జెట్ పూర్తిగా విరుద్ధమని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల మూసివేత, ఉపాధ్యాయుల కొరత, మౌలిక వసతుల లేమి కొనసాగుతున్నా నిధులు పెంచకపోవడం ఆందోళనకరమని విమర్శించారు. ఉన్నత, సాంకేతిక విద్యకు కేటాయింపులు సరిపోవడం లేదని, ఫీజుల పెంపు, స్కాలర్‌షిప్‌ల తగ్గింపుతో పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని తెలిపారు. నూతన విద్యా విధానం అమలుకు అవసరమైన నిధులు కేటాయించకపోవడం కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు. విద్యారంగానికి తక్షణమే నిధులు పెంచి, ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పడగ ఇందు, తుర్రం రాణి, కోసం సుమలత, మడకం రమ, బన్నీ సురేష్, కుమార్, నరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ స్మైల్ లక్ష్యం బాల కార్మిక నిర్మూలన

- **ఆపరేషన్ స్మైల్–XIIలో 166 మంది బాలల విముక్తి, 20 కేసులు నమోదు**
- **సీపీ అంబర్ కిషోర్ ఝా**



**పెద్దపల్లి బ్యూరో, ఫిబ్రవరి 02 (డిడి9 వార్త):**
రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో నిర్వహించిన ఆపరేషన్ స్మైల్-XII కార్యక్రమం విజయవంతమైందని పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.

జనవరి 1 నుంచి 31 వరకు జరిగిన ఈ కార్యక్రమంలో మొత్తం 166 మంది బాల బాలికలను గుర్తించి విముక్తి చేయగా, 20 కేసులు నమోదు చేసి 20 మందిని అరెస్ట్ చేశారు.

బాలల హక్కులు, భద్రత పరిరక్షణే లక్ష్యంగా ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని సీపీ తెలిపారు.



# పల్లెల నుంచి ప్రపంచ స్థాయి విజేతల కొరకు సి.ఎం.కప్ అంతర్గాం తహసీల్దార్ తూము రవీందర్ పటేల్

**పెద్దపల్లి జిల్లా, డి డి 9 వార్త ఫిబ్రవరి 02**
పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ అంతర్గాం టి.టి.ఎస్.లో పల్లెల నుంచి ప్రపంచ స్థాయి విజేతల కొరకు సి.ఎం.కప్ ఆటల పోటీలు ఉదయం 1000 గంటలకు ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా కబడ్డీ, కోకో, వాలీబాల్, క్రీడలు నిర్వహించారు. క్రీడా ప్రారంబోత్సవాన్ని అంతర్గాం తహసిల్దార్ తూము రవీందర్ పటేల్, ఎం.పి.డి.ఓ. తిరుపతి, ఎం.ఇ.ఓ. ఏకాంబరం, అంతర్గాం సర్పంచ్ రవి కుమార్, పి.ఇ.టి.లు శోభారాణి, తిరుపతి, మౌనిక,నిర్మల వివిధ పాటశాలల అధ్యాపకులు, ఉన్నతాదికారులు కబడ్డీ ఆటలో పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్రీడల్లో అంతర్గాం, పోట్యాల గ్రామాల క్రీడాకారులు పాల్గొనడం జరిగింది. అలాగే ఈ పోటిల్లో గెలిచిన విజేతలకు తేది:03.02.2026 రోజున బహుమతి ప్రాదానం చేయబడుతుందని,ఈ కార్యక్రమములో మెడికల్ క్యాంప్ ను కూడా నిర్వహించటం జరిగిందని.ఈ కార్యక్రమం లో అంతర్గాం తహసిల్దార్ తూము రవీందర్ పటేల్, ఎం.పి.డి.ఓ. తిరుపతి, ఎం.ఇ.ఓ. ఏకాంబరం,టీ టీ ఎస్ అంతర్గాం సర్పంచ్ రవి కుమార్ నాయక్, పి.ఇ.టి.లు శోభారాణి, తిరుపతి, మౌనిక, నిర్మల, అంతర్గాం, పోట్యాల గ్రామాల క్రీడాకారులు, యువకులు పాల్గొన్నారు.




## పదవ తరగతిలో 100% ఫలితాలే లక్ష్యంగా
# డిఎన్ఆర్ ట్రస్టు నిరంతర కృషి

- **డిఎన్ఆర్ విజయపథం ఎస్ఎస్సి స్టడీ మెటీరియల్ ఉచిత పంపిణీ**
- **డిఎన్ఆర్ ట్రస్ట్ అధినేత దొడ్డ ప్రతాప్ రెడ్డి**



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
ములుగు జిల్లా వెంకటాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో, తేదీ 02022026 రోజున డిఎన్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో రూపొందించిన "డిఎన్ఆర్ విజయపథం -

ఎస్ఎస్సి స్టడీ మెటీరియల్" ఉచిత పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధిక అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిఎన్ఆర్ ట్రస్టు అధినేత దొడ్డ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ, "విద్యార్థులే దేశ భవిష్యత్తు. వారి భవితను తీర్చిదిద్దడమే మన ప్రధాన కర్తవ్యం" అనే నినాదంతో, విద్యాదానం మహాదానం అనే సంకల్పంతో గత *17 సంవత్సరాలుగా ములుగు జిల్లాలో గుణాత్మక విద్యాభివృద్ధి కోసం నిరంతరం కృషి, నిర్వీరామ తపనతో నాన్న గారి ఆశయ సాధనయే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. ఈ కృషిలో భాగంగా, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు డా. కందాల రామయ్య సమన్వయంతో, రాష్ట్రంలోని వివిధ విషయ నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే రూపొందించబడిన ఈ స్టడీ మెటీరియల్, పదవ తరగతి విద్యార్థులు 100% ఉత్తీర్ణతతో పాటు అత్యుత్తమ మార్కులు సాధించేలా ప్రత్యేకంగా రూపకల్పన చేయబడిందని పేర్కొన్నారు.వెంకటాపూర్ మండలం లోని 5 ఉన్నత పాఠశాలలకు ఈ మెటీరియల్ ను తెలుగు, హిందీ, ఇంగ్లీష్, గణితం, భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం మరియు సాంఘిక శాస్త్రం వంటి అన్ని సబ్జెక్టులను కవర్ చేస్తూ, పబ్లిక్ పరీక్షల నమూనాకు అనుగుణంగా, స్వీయ అభ్యాసానికి అనువుగా ఈ మెటీరియల్ రూపొందించబడిందని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఈ స్టడీ మెటీరియల్‌నుచక్కగా వినియోగించు కొని జిల్లా విద్యాశాఖ అమలు చేస్తున్న ప్రత్యేక కార్యాచరణకు అనుసంధానంగా వినియోగించి, ములుగు జిల్లాను పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్రంలోనే ముందంజలో నిలిపేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా ఈ స్టడీ మెటీరియల్‌ను పాఠశాల గ్రంథాలయంలో రిఫరెన్స్ మెటీరియల్‌గా భద్రపరచాలని సూచించారు. ఈ కార్యక్రమలో పాల్గొన్న ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి. కోటి గారు మాట్లాడుతూ,పెదవిద్యార్థుల విద్యకు సహకారం అందిస్తున్న డిఎన్ఆర్ ట్రస్టు సేవలు అభినందనీయమని కొనియాడారు. డిఎన్ఆర్ ట్రస్టును స్ఫూర్తిగా తీసుకుని, పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల సంఖ్య పెంపుదల కోసం ఇల్లు ఇల్లూ తిరిగి 'మా బడి' కార్యక్రమాన్ని బలోపేతం చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నల్లగుంట ప్రధానోపాధ్యాయురాలు భాగ్య లక్ష్మి, లష్మిదేవి పేట ప్రధానోపాధ్యాయులు సురేష్ ఉపాధ్యాయులు డా. డాక్టర్ కందాల రామయ్య, జనగాం బాబురావు. వంక సాంబయ్య, కె.రవి, వేణు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



# మునిసిపల్ ఎన్నికల నిర్వహణకు పి.ఓలు, ఏ.పి.ఓ లకు శిక్షణ

- **ఎన్‌టిపిసి కాకతీయ కల్యాణ మండపంలో జిల్లా స్థాయి శిక్షణా తరగతులు**

**పెద్దపల్లి బ్యూరో, ఫిబ్రవరి 02 (డిడి9 వార్త):**
మునిసిపల్ సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా సోమవారం ఎన్‌టిపిసి కాకతీయ కల్యాణ మండపంలో జిల్లా స్థాయిలో *ప్రిసైడింగ్ అధికారులు (పి.ఓలు), అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు (ఏ.పి.ఓలు) కు శిక్షణా తరగతులు నిర్వహించారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణశ్రీ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ శిక్షణా కార్యక్రమంలో శిక్షకులు కేడం శ్రీనివాస్, ఎన్. రాజేందర్ రెడ్డి, కె. కృష్ణా రెడ్డి, జి. అంజన్ కుమార్లు పోలింగ్ రోజున పి.ఓలు, ఏ.పి. ఓలు నిర్వర్తించాల్సిన విధులు, బాధ్యతలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. అంతర్గాం, ధర్మారం, ఎలిగేడు, జూలపల్లి, ఓదెల, పాలకుర్తి, పెద్దపల్లి, శ్రీరాంపూర్, సుల్తానాబాద్ తదితర మండలాలకు చెందిన ఉపాధ్యాయులను పి.ఓలు, ఏ.పి. ఓలుగా ఎంపిక చేశారు. రామగుండం నగర పాలక సంస్థ నుండి 332 మంది, పెద్దపల్లి మునిసిపల్ నుండి 89 మంది, మంథని మునిసిపల్ నుండి 31 మంది, సుల్తానాబాద్ మునిసిపల్ నుండి 36 మంది పి.ఓలుగా ఎంపికై ఉదయం పూట శిక్షణ పొందారు. అదే సంఖ్యలో ఉన్న అసిస్టెంట్ పి.ఓలకు మధ్యాహ్నం శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో మంథని, పెద్దపల్లి, సుల్తానాబాద్ మునిసిపల్ కమిషనర్‌లు మనోహర్, వెంకటేష్, రమేష్, రామగుండం నగర పాలక సంస్థ ఎస్.ఈ గురువీర, అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఆర్.ఓ ఆంజనేయులు, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఎన్నికల పరిశీలకులు కె. పద్మజా రాణి శిక్షణా శిబిరాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.

## తెలంగాణ సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం

# ములుగు జిల్లా నూతన కమిటీ ఎన్నిక






- **అధ్యక్షులుగా బొంతల కమలాకర్**
- **ప్రధాన కార్యదర్శిగా పాయం వీరనారాయణ**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
తేదీ:02022026సోమవారం రోజున జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ములుగు యందు సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు గడల నాగేశ్వర రావు అధ్యక్షతన నిర్వహించబడినటువంటి సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల సమావేశంలో జిల్లా నూతన బాడీని ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికలో జిల్లా అధ్యక్షులుగా బొంతల కమలాకర్, ప్రధాన కార్యదర్శిగా వీరనారాయణ, సెక్రటరీగా మందపెల్లి కృష్ణ, జిల్లా గౌరవాధ్యక్షులుగా వేం యాకుబ్ రెడ్డి, గౌరవ మహిళ అధ్యక్షురాలుగా ప్రమీల, సలహాదారులుగా గడల నాగేశ్వర్ రావు, మద్దెల నాగేశ్వరరావు, శాశ్వత గౌరవ అధ్యక్షులుగా బానోతు దేవ్ సింగ్, ఆర్థిక కార్యదర్శిగా ఏడుకొండలు, మహిళా కార్యదర్శిగా చందన, అన్నపూర్ణ, సాంస్కృతిక కార్యదర్శులుగా నరసింహ, జమున మల్లికార్జున్, బద్రు నాయక్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నిక కాబడినటువంటి అధ్యక్ష ,కార్యదర్శులు కమలాకర్, వీరనారాయణ మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి జిల్లా కమిటీ బాధ్యతలు అప్పజెప్పిన సోషల్ ఫోరం కమిటీ సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, ఫోరం తమపై నిలిపిన నమ్మకాన్ని రెట్టింపు చేస్తామని సోషల్ ఫోరం ద్వారా మరిన్ని వినూత్న కార్యక్రమాలు, విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించడంలో ముందుంటూ విద్యార్థుల సర్వతో అభివృద్ధికి, సామాజిక స్పృహకు కృషి చేస్తామని వారు అన్నారు.

# పక్షవాతం బాధితుడికి 'చేతన మీ సేవ ' చేయూత

- **ఆర్థిక సాయం అందజేసిన మీసేవ నిర్వాహకుడు రంజిత్ నాయక్**
- **50 కిలోల బియ్యం, నోట్‌బుక్స్ , నగదు పంపిణీ**

**భద్రాచలం, ఫిబ్రవరి 2 (డిడి9 వార్త)**
కష్టాల్లో ఉన్న వారికి తోడుగా నిలవడమే నిజమైన మానవత్వమని భద్రాచలం పట్టణానికి చెందిన చేతన మీసేవ నిర్వాహకుడు భుక్యా రంజిత్ నాయక్ చాటిచెప్పారు. పక్షవాతంతో మంచానపడి, ఉపాధి కోల్పోయి సతమతమవుతున్న రవీందర్ అనే బాధితుడి కుటుంబానికి ఆయన భరోసాగా నిలిచారు.

**వివరాల్లోకి వెళ్తే...**

భద్రాచలం పట్టణానికి చెందిన రవీందర్ పక్షవాతం బారిన పడటంతో గత కొంతకాలంగా పనికి వెళ్లలేని స్థితిలో ఉన్నారు. ఇద్దరు కుమార్తెలున్న ఆ కుటుంబానికి రవీందర్ అనారోగ్యం కోలుకోలేని దెబ్బ తీసింది. ఒకపక్క వైద్య ఖర్చులు, మరోపక్క ఇంటి పోషణ భారమై ఆ కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ విషయం తెలుసుకున్న రవీందర్ కుటుంబ సభ్యులు చేతన మీసేవ నిర్వాహకుడు రంజిత్ నాయక్‌ను ఆశ్రయించారు. వారి దీనస్థితిపై వెంటనే స్పందించిన రంజిత్ నాయక్, మానవతా దృక్పథంతో తక్షణ సహాయం అందించారు. బాధితుడి వైద్య ఖర్చుల నిమిత్తం నగదును అందజేయడంతో పాటు, ఆ కుటుంబం ఆకలి తీర్చేందుకు



50 కిలోల బియ్యం పంపిణీ చేశారు. అలాగే, రవీందర్ కుమార్తెల చదువుకు ఆటంకం కలగకుండా వారికి అవసరమైన నోట్ బుక్స్‌ను అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. దాతలు ముందుకు రావాలి: రంజిత్ నాయక్

ఈ సందర్భంగా రంజిత్ నాయక్ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం మనందరి బాధ్యతని పేర్కొన్నారు. అనారోగ్యంతో ఉన్న రవీందర్ కుటుంబానికి తోచిన సాయం అందించి వారికి ధైర్యాన్ని ఇవ్వాలని, మరికొందరు దాతలు కూడా ముందుకు వచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## లంబులాద్రి లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణం, రథోత్సవం

# నిర్వహించిన-సర్పంచ్ గాదె స్రవంతి-సుధాకర్

- **ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజన్న సేవా సమితి చైర్మన్-మనాలి ఠాగూర్**

**పెద్దపల్లి జిల్లా., (డి డి 09 వార్త)**
**ఫిబ్రవరి 02**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ఆకెనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె స్రవంతి - సుధాకర్ సర్పంచ్ ఆధ్వర్యంలో లంబులాద్రి లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణం & రథోత్సవం కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఈ పవిత్ర కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గ్రామ అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు, నియోజకవర్గ ప్రజల సుఖసంతోషాల కోసం ప్రార్థించారు.స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమం లో నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.






## మహనీయుడు అంబేద్కర్

# కాంస్య విగ్రహ సన్నాహాలు

- **జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గం రాక...**
- **అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి పలువురు రాష్ట్ర ప్రముఖుల రాక....**
- **విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి జిల్లా ఉన్నతాధికారులను ఆహ్వానించనున్న కమిటీ...**
- **ఆవిష్కరణ అనంతరం జిల్లా మాలల ఆత్మీయ సమ్మేళన సభ....**

**చర్ల, ఫిబ్రవరి 2( డిడి 9 వార్త )**
చర్ల మండల కేంద్రంలోని శ్రీనివాస కళ్యాణం మండపంలో జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో దళితరత్న, మాల మహానాడు రాష్ట్ర నాయకులు తడికల లాలయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో చర్ల మండలంలోని తేగడ వై జంక్షన్ వద్ద రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహ ఏర్పాటుకై తీర్మానించడమైనది. ఈ సమావేశంలో మండలంలోని మాల మహానాడు సీనియర్ నాయకులు కొంగూరు నరసింహారావు, సీనియర్ పాత్రికేయులు కొంగూరు రమణారావు, దొడ్డ ప్రభుదాస్ లు, జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు తోటమల్ల రమణమూర్తి, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు ఏడెల్లి గణపతి, మాల మహానాడు మండల గౌరవ అధ్యక్షుడు మోతుకూరి ప్రభాకర్, డివిజన్ నాయకులు నిట్ట అబ్బులు, రూంజా సుమన్, కొంగూరు సత్యనారాయణ, ఇప్పా ప్రభుదాసు, చీదరగడ్డ రవి, కొంగూరు శ్యామసుందర్, జెట్టి వెంకటేశ్వర్లు, తోకల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు టౌన్ మాస్టర్ ప్లాన్

- **రూ.50 కోట్లతో పట్టణ అభివృద్ధి**
- **20 వార్డులు కాంగ్రెస్సే గెలుపొందాలి**
- **కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉంది**
- **పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క**



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
ములుగు పట్టణ అభివృద్ధి కోసం మాస్టర్ ప్లాన్ అమలు చేస్తామని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు. మేడారం జాతర స్ఫూర్తితో పట్టణాన్ని అభివృద్ధి పరుస్తానని ఆమె తెలిపారు. ములుగు మునిసిపల్ ఎన్నికల సన్నాక సమావేశంలో అభ్యర్థులతో సమావేశమైన సందర్భంగా ఆమె మాట్లాడుతూ ములుగులో 20 వార్డులు ఉన్నాయని 20కి 20 వార్డులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. 50 కోట్ల రూపాయలతో ములుగు పట్టణాన్ని అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ములుగు పట్టణంలోని గడి గడ్డలో అదనంగా స్మశాన వాటిక నిర్మిస్తామని, రెండు రోజుల్లో స్థలం కేటాయిస్తానని ఆమె తెలిపారు. కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు యువ నాయకత్వం పైనే ఆధారపడి ఉందని పార్టీ పటిష్టతకు మునిసిపల్ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపుకు యువత ముందుకు రావాలని ఆమె ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



## కాంగ్రెస్ పార్టీ ముత్తారం గ్రామ శాఖ కమిటీ నియామకం

**మంథని, ఫిబ్రవరి 2 (డిడి 9 వార్త)**

ముత్తారం గ్రామ కాంగ్రెస్ పార్టీ శాఖ కమిటీని తాజాగా నియమించారు. ఐటీ, ఇండస్ట్రీస్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర టీపీసీసీ జనరల్ సెక్రెటరీ దుద్దిళ్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు ఈ నియామకాలు చేపట్టారు. గ్రామ శాఖ ఉపాధ్యక్షులుగా అమ్ము పెద్ద రవి, బాలసాని రాజ్ కుమార్‌లను నియమించారు. ప్రధాన కార్యదర్శిగా అమ్ము వెంకటస్వామి, బీసీ సెల్ బాధ్యతలను జక్కుల రమేష్‌కు అప్పగించారు. సహాయక కోశాధికారిగా గుడి రాములు, కిసాన్ సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా రాపెల్లి సురేందర్‌ను నియమించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు వాజిద్ పాషా, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గాదం శ్రీనివాస్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు అల్లం కుమారస్వామి, ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షులు కోల విజయ్ పాల్గొన్నారు. నూతనంగా నియమితులైన నాయకులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు సూచించారు.



## బస్తీ బతుకుల్లో మార్పే లక్ష్యం క్షేత్రస్థాయిలో

- **ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పర్యటన**

**రాజేంద్రనగర్ ఫిబ్రవరి 02(డిడి 9 వార్త):::**

నియోజకవర్గ ప్రజల మౌలిక సమస్యలకు శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ క్షేత్రస్థాయిలో పర్యటించారు. అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని కాటేదాన్ డివిజన్‌లో ఉన్న ఉడంగడ్డ, పల్లెచెరువు బస్తీలను ఆయన విస్తృతంగా సందర్శించి,అక్కడి ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడారు.

బస్తీల్లో నెలకొన్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించిన ఎమ్మెల్యే

అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధరణ,నిరంతర తాగునీటి సరఫరాలోని ఇబ్బందుల పరిష్కారం,నూతనసిసి రోడ్ల నిర్మాణం,వీధి దీపాలు నిరంతరం వెలిగేలా చర్యలు,అలాగే సశ్మశాన వాటికలో కనీస మౌలిక సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించారు.ఈ పర్యటనలో అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్యతో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. గుర్తించిన ప్రతి సమస్యపై వెంటనే ప్రణాళికలు సిద్ధం చేసి,ఆలస్యం లేకుండా పనులు ప్రారంభించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.ప్రజల కనీస అవసరాలను తీర్చడమే మా తొలి ప్రాధాన్యత,ప్రతి బస్తీలో మౌలిక వసతులు పూర్తిస్థాయిలో మెరుగుపడే వరకు మా ప్రయత్నం ఆగదని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# చీమలపాడు, కొయ్యూరు ఇసుక సొసైటీ వివాదాన్ని పరిష్కరించాలి

- **మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య డిమాండ్**
- **అధికారులకు సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నాయకుల వినతి**

**భద్రాచలం/చర్ల, ఫిబ్రవరి 02 (డిడి9 వార్త )**



చర్ల మండలంలోని చీమలపాడు, కొయ్యూరు గిరిజన ఇసుక సొసైటీల మధ్య నెలకొన్న వివాదాన్ని తక్షణమే పరిష్కరించి, ఆదివాసీలకు న్యాయం చేయాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రంగారెడ్డిలతో కలిసి వారు జిల్లా అధికారులను కలిశారు. ఈ సందర్భంగా ఏఓ , టీఎస్ఎండీసీ పీఓ శంకర్ నాయక్‌లకు సమస్యపై వినతిపత్రం అందజేశారు.

**నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు:**

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, చీమలపాడు మరియు కొయ్యూరు గిరిజన సొసైటీలను వేర్వేరుగా నడుపుకోవడానికి స్పష్టమైన నిబంధనలు ఉన్నాయని గుర్తు చేశారు. అయితే, కొందరు వ్యక్తులు రాజకీయ ఆధిపత్యంతో తప్పుడు పద్ధతులు అనుసరిస్తూ, రెండు గ్రామాలను కలిపి ఒకే సొసైటీగా (తలకాపులుకంగా) మార్చారని మండిపడ్డారు. దీనివల్ల స్థానిక ఆదివాసీల హక్కులకు భంగం కలుగుతోందని, ఈ అక్రమ సభ్యత్వాలను వెంటనే రద్దు చేయాలని వారు కోరారు.

**అధికారుల సానుకూల స్పందన**

నిబంధనల ప్రకారం చీమలపాడు, కొయ్యూరు గ్రామాలకు విడివిడిగా సొసైటీలను ఏర్పాటు చేసి, ఆయా గ్రామాల ఆదివాసీలకు ఉపాధి కల్పించాలని వారు అధికారులను కోరారు. దీనిపై అధికారులు స్పందిస్తూ.. క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జాటోత్ కృష్ణ, భద్రాచలం డివిజన్ కమిటీ సభ్యులు సాయన్న, శివప్రశాంత్, చర్ల మండల కార్యదర్శి పాలెం చుక్కయ్య, నాగరాజు పాల్గొన్నారు. అలాగే చీమలపాడు సొసైటీ అధ్యక్షురాలు ఇర్పా సామ్రాజ్యం, సభ్యులు బెల్లంకొండ ధన, తల్లాడ నాగలక్ష్మి, కారం స్వప్న, ఒట్టె సంధ్యారాణి, గెలగల శాంతకుమారి, ఎలగల విజయలక్ష్మి, కాక పార్వతి, మండప నాగమణి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతులు అధిక దిగుబడులను సాధించాలి: ఏవో

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో (బయ్యారం) ఫిబ్రవరి 2:**

రైతులు అధిక దిగుబడులను సాధించాలని ఏ ఓ రాజు అన్నారు.బయ్యారం మండలంలోని కొత్తపేట పంచాయతీ పరిధిలో కడియాల వెంకట్రావు వ్యవసాయ క్షేత్రాన్ని మండల వ్యవసాయ అధికారి ఏవో రాజు సందర్శించారు.వ్యవసాయ క్షేత్రంలో కూలీలతో వరినాట్లు వేసి వ్యవసాయం పై రైతులకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో ఏవో మాట్లాడుతూ వరి నాట్లు వేయడంలో మహారాష్ట్ర కూలీలు తనదైన శైలిలో వరి నాట్లు వేసి కాలి బాటలు విడిచిపెట్టడం జరుగుతుందని,దీని ద్వారా సస్యరక్షణ సమగ్ర ఎరువుల యాజమాన్య పద్ధతులు పాటించడం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చని అన్నారు.వ్యవసాయ శాఖ ఎల్లప్పుడూ రైతులకు సాంకేతిక మార్గదర్శకత్వం అందిస్తూ శాస్త్రీయ పద్ధతులను ప్రోత్సహిస్తుందని దీనిని రైతులు ఆచరించి అధిక దిగుబడులు సాధించాలని కోరారు .ఈ కార్యక్రమంలో కొత్తపేట వ్యవసాయ విస్తరణ అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఐటీడీఏ పీఓ బి. రాహుల్

- **అర్హులైన ప్రతి కుటుంబానికి పథకాలు అందాలి**
- **గిరిజన దర్బార్‌లో వెల్లువెత్తిన వినతులు**
- **పోడు పట్టాలు, గిరి వికాసం, పెన్షన్లపై గిరిజనుల ఆవేదన**

**భద్రాచలం, ఫిబ్రవరి 2 (డిడి9 వార్త)**



గిరిజన దర్బార్‌కు అర్జీలు సమర్పించడానికి వచ్చే ప్రతి అర్హ గిరిజన కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. సోమవారం భద్రాచలంలోని ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో వివిధ సమస్యలపై గిరిజనుల నుంచి ఆయన అర్జీలు స్వీకరించారు. యూనిట్ అధికారుల సమక్షంలో అర్జీలను పరిశీలించిన ఆయన, ఐటీడీఏ పరిధిలో పరిష్కరించగల సమస్యలను వెంటనే పరిష్కరించి, మిగిలిన వాటిని సంబంధిత శాఖల అధికారులకు పంపిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. ఈ గిరిజన దర్బార్‌కు అధిక సంఖ్యలో గిరిజనులు హాజరై, పోడు భూముల పట్టాలు, పోడు పట్టాల ఆన్లైనీకరణ, గిరి వికాసం ద్వారా సబ్సిడీపై కరెంటు కనెక్షన్, బోరు, మోటార్లు, స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపు, భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, మారుమూల గిరిజన గ్రామాలకు రోడ్డు, విద్యుత్ సౌకర్యాలు, నూతన మత్స్య సొసైటీలు ఏర్పాటు, వితంతు-ఒంటరి మహిళలకు ఆసరా పెన్షన్లు, ప్రభుత్వ-ప్రైవేటు రంగాల్లో శిక్షణల ద్వారా ఉపాధి అవకాశాలు, దీర్ఘకాలిక వ్యాధులకు వైద్య సహాయం, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో జరిగిన తప్పుల సవరణ వంటి అంశాలపై అర్జీలు సమర్పించారు. జూలూరుపాడు మండలం గురువాగు తండాకు చెందిన తులసి సోలార్ విద్యుత్ కనెక్షన్‌తో బోరు మోటార్ ఏర్పాటు కోసం, అశ్వాపురం మండలం మామిళ్లవాయి గ్రామ గిరిజనులు పోడు భూముల్లో సోలార్ విద్యుత్ కనెక్షన్ కోసం, పెనుబల్లి మండలం వీఎంబంజర గ్రామానికి చెందిన లక్ష్మీ, పినపాక మండలం తొగూడెం గ్రామానికి చెందిన పాపమ్మ భూ సమస్యల పరిష్కారం కోసం అర్జీలు పెట్టుకున్నారు. అలాగే ములకలపల్లి మండలం సీతయ్యగూడెం గ్రామానికి చెందిన సాలమ్మ ఇందిరమ్మ ఇండ్ల కోసం, సత్తుపల్లి మండలం కాకరపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ పోడు పట్టాల కోసం, ఏంకూరు మండలం రఘునాధపాలెం గ్రామానికి చెందిన రాధా వ్యవసాయ బోరు మోటార్ కోసం, చర్ల మండలం సున్నం గుంపు గ్రామానికి చెందిన ఇసుక సొసైటీ మహిళలు ఇసుక సొసైటీకి సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం అర్జీలు సమర్పించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, డీటీఆర్వో ఎఫ్ఆర్ లక్ష్మీనారాయణ, ఏపీఓ పవర్ వేణు, ఎస్డీసీ ఉదయ్ కుమార్, ఆర్సీఓ గురుకులం అరుణకుమారి, ఏడీఎంహెచ్ఓ సైదులు, ఏవో సున్నం రాంబాబు, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, పీవీటీజీ అధికారి గన్య, హౌసింగ్ ఏఈ హేమంత్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యారంగానికి కేంద్ర బడ్జెట్లో తీరని అన్యాయం–డిఎస్ఎఫ్ఐ

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో పెద్దగూడూరు, ఫిబ్రవరి 02,**

2026:కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి మొండిచేయి చూపిన కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సోమవారం పెద్దగూడూరు మండల కేంద్రంలో డీఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా నాయకులు బానోత్ దేవేందర్ నేతృత్వంలో కార్యకర్తలు కళ్లకు గంతలు కట్టి నిరసన వ్యక్తం చేశారు.కళ్లు మూసుకుని బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరి నశించాలని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కెలోత్ సాయికుమార్,రాష్ట్ర నాయకులు శాంతి కుమార్,రాష్ట్ర కోశాధికారి గుగులోతు సూర్య ప్రకాష్ హాజరై ప్రసంగించారు. వారు మాట్లాడుతూ.....మొత్తం కేంద్ర బడ్జెట్ రూ.53.47 లక్షల కోట్లలో విద్యారంగానికి కేవలం రూ.1,39,289 కోట్లు మాత్రమే, అంటే 2.6 శాతం నిధులే కేటాయించడం తీవ్ర అన్యాయం అని విమర్శించారు.ఇందులో పాఠశాల విద్యకు రూ.78,572 కోట్లు,ఉన్నత విద్యకు




రూ.50,078 కోట్లు మాత్రమే కేటాయించారని తెలిపారు.సమగ్ర శిక్ష అభియాన్‌కు రూ.41,250కోట్లు కేటాయించినప్పటికీ, ఆ పథకం లక్ష్యాలు నెరవేరే పరిస్థితి లేదని అన్నారు.ఈ బడ్జెట్ కేటాయింపులతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం అసాధ్యమని,విద్యాసంస్థల్లో లింగ,సామాజిక అంతరాలు మరింత పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు.అంగన్వాడీలు ,పీఎంశ్రీ పాఠశాలలు,కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, మధ్యాహ్న భోజన పథకం వంటి కీలక రంగాలకు సరిపడా నిధులు లేవని తెలిపారు.టాయిలెట్లు, మంచినీరు వంటి మౌలిక సదుపాయాల కల్పన కూడా ఈ బడ్జెట్‌తో సాధ్యం కాదన్నారు.నూతన జాతీయ విద్యా విధానం-2020 పేరుతో ఏఐ ఇంటిగ్రేషన్, డిజిటల్ ఇన్‌ఫ్రా,స్కిల్ డెవలప్‌మెంట్, వృత్తి నైపుణ్య కోర్సులకు అధిక ప్రాధాన్యం ఇస్తూ,కార్పోరేట్ కంపెనీల అవసరాలకు అనుగుణంగా మానవ వనరులు తయారు చేసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.కోఠారి కమిషన్ సిఫార్సుల ప్రకారం దేశ జీడీపీలో 6 శాతం నిధులు విద్యారంగానికి కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.ప్రభుత్వ విద్యాసంస్థల్లో డ్రాపౌట్స్, లెర్నింగ్ గ్యాప్స్ రోజురోజుకు పెరుగుతున్నాయని, అవసరమైనంత మంది ఉపాధ్యాయులు లేకపోవడం, ఉపాధ్యాయ శిక్షణ, విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలకు నిధుల కొరత ఉందని తెలిపారు. కేంద్ర విశ్వవిద్యాలయాలు మౌలిక సదుపాయాల లేమితో కునారిల్లుతున్నాయని విమర్శించారు.10 వేల మెడికల్ సీట్లు పెంచుతామని ప్రకటించినప్పటికీ, ఎన్టీఏ నిర్వహించే నీట్ పరీక్షపై ప్రజలు విశ్వాసం కోల్పోయారని, వైద్య విద్య సంపన్న వర్గాలకే పరిమితమవుతోందని అన్నారు. ఎయిమ్స్,ఐఐటీ, ఐఐఎం వంటి సంస్థలు గ్రామీణ విద్యార్థులకు అందుబాటులోకి రావాలని డిమాండ్ చేశారు.పీఎం-ఉష పథకం కింద మంజూరైన ఇంటిగ్రేటెడ్ లేడీస్ హాస్టల్స్ బడ్జెట్ లేక మధ్యలోనే ఆగిపోయాయని,డిజిటల్ విద్య నిర్ణయాలు గ్రామీణ-పట్టణ విద్యార్థుల మధ్య డిజిటల్ డివైడ్‌ను మరింత పెంచుతున్నాయని అన్నారు.గతంలో కేటాయించిన బడ్జెట్‌లోనూ 20 నుంచి 30 శాతం నిధులు ఖర్చు చేయలేదని, బడ్జెట్ కేటాయింపులు పేపర్లకే పరిమితమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డీఎస్ఎఫ్ఐ రాష్ట్ర కోశాధికారి సూర్య ప్రకాష్,భూక్య శ్రీకాంత్, గుగులోతు శివ వర్మ, మండల నాయకులు గణేష్, నవీన్, చంటి, శేఖర్, రేవంత్, విక్రమ్, వినయ్, మురళి, వెంకట్, సారం తదితరులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



## ధాత్రి కాలనీ సమస్యలపై ప్రజావాణిలో వినతిపత్రం

- **సమస్యలు పరిష్కరించాలని కోరిన కాలనీ వాసులు**

**రాజేంద్రనగర్ ఫిబ్రవరి 02(డిడి 9 వార్త):**

సర్కిల్ బండ్లగూడా జాగీర్ పరిధిలోని 122 వ వార్డులో ఉన్న ధాత్రి సోగ్నారె లే అవుట్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్‌కు కాలనీ ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు. వీధి దీపాలకు సంబంధించి తుప్పుపట్టిన పాత ఇనుప విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాలని ,ప్రధాన రహదారికి అనుసంధానంగా ఉన్న 12 మట్టి రోడ్లకు సిసి రోడ్లు వేయాలని కోరారు. అలాగే పార్కుల అభివృద్ధికి నిధులు కేటాయించాలని, కాలనీలో పెరుగుతున్న వీధికుక్కల బెడదపై తక్షణ చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు శివ రామిరెడ్డి, ఉపాధ్యక్షులు వి. భాస్కరరెడ్డి,ప్రధాన కార్యదర్శి కొండ ఆనందరెడ్డి, సంయుక్త కార్యదర్శి కె.జగన్నాథ స్వామి,కోశాధికారి కొంపెల్ల కామేశ్వరరావుతో పాటు ఇతర కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు...

# తల్లులకు మొక్కులు... తగ్గని భక్తులు...

- **మహాజాతర ముగిసినా కొనసాగుతున్న భక్తుల ప్రవాహం...**
- **కిటకిటలాడుతున్న మేడారం బస్టాండ్...**
- **బస్సెనుక బస్సు... బండెనుక బండి కట్టినట్లుగా రద్దీ...**
- **ఒక బస్సు ఆగితే... కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్...**
- **పస్రా నుంచి తాడ్వాయి వరకు వాహనాల నిలువు...**
- **జంపన్నవాగులో తగ్గని పుణ్యస్నానాలు...**

**ఏటూర్నాగారం క్రైమ్,ఫిబ్రవరి 02,(డిడి9 వార్త):**

మేడారం మహాజాతర ముగిసినప్పటికీ భక్తుల రాక ఏమాత్రం తగ్గడం లేదు.

దూర ప్రాంతాల నుంచి మొక్కులు తీర్చుకోవడానికి భక్తులు సీమల దారిలా తరలివస్తుండడం విశేషంగా మారింది.

మహాజాతర సమయంలోనే భక్తుల రద్దీ ఉంటుందని భావించిన అధికారులు, ఇప్పుడు జాతర అనంతరం కూడా అదే స్థాయిలో జనసందోహం కొనసాగుతుండటంతో అప్రమత్తంగా ఉన్నారు.

ఆర్టీసీ బస్సులు కిటకిటలాడుతున్నాయి. బండెనుక బండికట్టినట్లుగా బస్సెనుక బస్సు నడుస్తుండగా, ఒక బస్సు ఎక్కడైనా ఆగితే వెనుక ఉన్న వాహనాలు, బస్సులు కిలోమీటర్ల మేర నిలిచిపోతున్న పరిస్థితి నెలకొంది. పస్రా నుంచి తాడ్వాయి వరకు రోడ్డు మార్గంలో ట్రాఫిక్ జామ్‌లు కొనసాగుతున్నాయి. జంపన్నవాగులో భక్తుల పుణ్యస్నానాలు ఇంకా ఆగడం లేదు.

నల్లాల కిందనే కాకుండా వాగులోకి దిగిపోయి భక్తులు నీటిలో మునిగి స్నానాలు చేస్తున్నారు.

**అమ్మల పసుపు... కుంకుమలే శ్రీరామ రక్ష!!**

సమ్మక్క-సారలమ్మ గద్దెలకు చేరుకున్న భక్తులు మొక్కులు సమర్పించి, అక్కడి పసుపు-కుంకుమలు (బండారి) తీసుకుని తమ ఇళ్లకు వెళ్తున్నారు.

ఇళ్ల గుమ్మాలకు వాటిని కట్టుకుంటే,

ఇంటిల్లిపాదీ ఆరోగ్యంగా ఉండేందుకు, చెడు దృష్టి దరిచేరకుండా అమ్మల దీవెనలు ఉంటాయని భక్తుల నమ్మకం.

ఈ విశ్వాసంతోనే మహాజాతర ముగిసినా భక్తుల ప్రవాహం తగ్గడం లేదు.

**ఎల్లుండే అమ్మల తిరుగువారం పండుగ!!**

మహాజాతర ముగిసిన తర్వాత కూడా మేడారంలో మరో ముఖ్యమైన పండుగ నిర్వహించనున్నారు.

ఇప్పటినుంచి వారం రోజుల్లో

సమ్మక్క-సారలమ్మ తిరుగువారం పండుగ జరగనుంది.

ఈ సందర్భంగా పూజారులు గద్దెలను, గుడులను శుద్ధి చేసి ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు.

మేడారంలోని గద్దెలతో పాటు

కన్నెపెల్లిలోని సారలమ్మ గద్దె, ఆలయాన్ని కూడా శుభ్రపరచి మొక్కులు సమర్పిస్తారు. ఈ తిరుగువారం పండుగ అనంతరం మినీ జాతర కూడా జరుగుతుంది.





## గిరిజన విద్యార్థులకు ప్రీమెట్రిక్ ఉపకార వేతనాలు దరఖాస్తుకు మార్చి 31 ఆఖరి గడువు: ఐటీడీఏ పీవో బి. రాహుల్

**భద్రాచలం, ఫిబ్రవరి 2 (డిడి9 వార్త)**

2025-26 విద్యా సంవత్సరానికి గాను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న గిరిజన విద్యార్థులు ప్రీమెట్రిక్ స్కాలర్షిప్‌కు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు www.telanganaepass.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా ప్రీమెట్రిక్ స్కాలర్షిప్‌కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 'న్యూ స్కీమ్ డే స్కాలర్స్' పథకం కింద 5వ తరగతి నుంచి 8వ తరగతి వరకు చదువుతున్న బాలురకు సంవత్సరానికి రూ.1,000, బాలికలకు రూ.1,500 మంజూరు చేస్తామని తెలిపారు. అలాగే 'రాజీవ్ విద్యా దీవెన స్కీమ్' ద్వారా 9వ, 10వ తరగతులు చదువుతున్న డే స్కాలర్స్‌కు సంవత్సరానికి రూ.2,250, హాస్టలర్స్‌కు రూ.4,500 స్కాలర్షిప్ అందజేస్తామని వివరించారు. కావున అర్హులైన గిరిజన విద్యార్థులు తమ కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, బ్యాంక్ పాస్‌బుక్‌తో పాటు అవసరమైన పత్రాలతో వెబ్‌సైట్ ద్వారా ఈ నెల 31 మార్చి 2026లోపు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు. గడువు లోపు దరఖాస్తు చేయని విద్యార్థులు స్కాలర్షిప్‌కు అనర్హులవుతారని స్పష్టం చేశారు.





# రైల్వే కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- **కారేపల్లి రైల్వే స్టేషన్ ఎదుట కార్మికుల నిరసన**

**డిడి9 వార్త ఫిబ్రవరి2 ఖమ్మం బ్యూ-రో(కారేపల్లి):**

రైల్వే కార్మికుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కారేపల్లి రైల్వే స్టేషన్ ఎదుట మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా చేశారు. జాతీయ కొర్కెల దినోత్సవం సందర్భంగా ఏఐఆరఎఫ్`ఎస్సీఆరఎంయూ ఆధ్వర్యంలో కార్మికులు అందోళనను చేపట్టారు. ఈసందర్భంగా ఎస్సీఆరఎంయూ డోర్నకల్ బ్రాంచ్ చైర్మన్ చరణ్ నాయక్ కార్యదర్శి అంజియాదవ్ లు మాట్లాడుతూ 8వ వేతన సంఘం సిఫార్సులను వెంటనే అమలు చేయాలని, సేఫ్టీ కేటగిరి సిబ్బందికి రిస్క్ హార్డ్ షిఫ్ అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ట్రాక్ మెయింటెనర్ల అందరికి రూ.4200 గ్రేడ్ పే వేతనం అమలు చేయాలన్నారు. డెరక్టు రిక్రూట్మెంట్ కోటాలో 10శాతం పోస్టులు ఎల్డీసీఈ కు కేటాయించాలన్నారు. రైల్వే ఉద్యోగులకు బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్సీఆరఎంయూ అసిస్టెంట్ సెక్రటరీలు కరణ్ సింగ్, బాలాజీ, వైస్ చైర్మెన్లు సుందరయ్య, అరుణ్, యూత్ కమిటీ సభ్యులు బెజవాడ కఅష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఏజెన్సీగ్రామాలలో పర్యటిస్తు న్న మడే పూర్ణిమ,,,!!

- **పట్టింది బంగారం వలె ప్రజల్లొ ఆశీర్వాదం,,,**
- **కాంగ్రేసు పార్టీ అభివృద్దినే లక్షంగా ప్రజలతొ మమేకం,,,**
- **మేడారం అభివృద్ది పనులు ఎంతొ అద్బుతం,,,**
- **ములుగు జిల్లాకాంగ్రేసు సీనియర్ నేత మడెపూర్ణిమ**

**ఏటూరునాగారం క్రైం డిడి9 వార్త ఫిబ్రవరి 02**

ఏజెన్సీలోని గ్రామాలలో పర్యటిస్తు ప్రజలను కలుసుకుంటున్నారు, ప్రజలతొ మమేకం అవుతున్నారు, ములుగుజిల్లాలోని పలుమండలాల్లొ పర్యటిస్తు శుభకార్యాలకు హాజరవుతున్నారు, గోవిందరావుపేట,,తాడ్వాయి, బుట్టాయి గుడెం, మంగపేట, కోమటిపెల్లి, కాటాపురం, బీరెల్లి,రంగాపురం గ్రామాలలో పర్యటిస్తున్నారు కాంగ్రేసుపార్టీ అభివృద్దియె లక్ష్యంగా పనిచేస్తున్నారు, పేదలసమస్యలను అధికారుల దృష్టికి తీసుకెల్లి పరిస్కారం అయెవిధంగా చూస్తున్నారు, తన తండ్రి భూపతిపురం గ్రామస్తుడు గంగారం మాజీసర్పంచు ఏట్టి వెంకటనర్సయ్య సేవలను ప్రజలకు గుర్తుచేస్తు, ప్రజల్లొ ఒక నాయకురాలుగా కలిసిసేవలందిస్తున్నారు ఇదిలా ఉండగా మేడారం అభివృద్ది పనులకోసం సీతక్క ఆహర్నిశలు కృషిచేశారని తెలుపారు పనులు ప్రపంచంలోనె కీర్తి,,ప్రతిష్టలు ప్రతిభింబిస్తున్నాయి ఆదివాసిల సంప్రదాయం తరతరాలుగా భవిష్యత్తు తరాలకు తెలుస్తుందన్నారు,

# మెడికల్ రీయింబర్స్‌మెంట్, గ్రాట్యుటీ ప్రొసీడింగ్స్ మంజూరుకు కృతజ్ఞతలు

- **ఉపకులపతి డా. దండా రాజిరెడ్డి**
- **రిజిస్ట్రార్ డా.ఎ. భగవాన్ కు**
- **ఉద్యోగులు కృతజ్ఞతలు**

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 02(డిడి 9వార్త)**

శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న టైమ్ స్కేల్ సిబ్బందికి మెడికల్ రీయింబర్స్‌మెంట్ సౌకర్యంతో పాటు రూ.3 లక్షల కంపెన్సేషన్ గ్రాట్యుటీకి సంబంధించిన ప్రొసీడింగ్స్ మంజూరు చేసిన నేపథ్యంలో నాన్ టీచింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కృతజ్ఞత కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమం నాన్ టీచింగ్ అసోసియేషన్ అధ్యక్షులు పోతురాజు యాదయ్య అధ్యక్షతన రాజేంద్రనగర్ క్యాంప్ కార్యాలయంలో జరిగింది.ఈ సందర్భంగా ఉపకులపతి డా. దండా రాజి రెడ్డి ని టైమ్ స్కేల్ సిబ్బంది శాలువాతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్చాలు అందజేశారు. ఉద్యోగుల సంక్షేమానికి తీసుకున్న నిర్ణయాలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ ప్రక్రియలో సహకరించిన విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. ఏ. భగవాన్ కు కూడా ఉద్యోగులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ రీసెర్చ్ స్టేషన్ల నుంచి వచ్చిన నాన్ టీచింగ్ సిబ్బంది, అసోసియేషన్ ముఖ్య కార్యదర్శి ఏ.చెంచు రామయ్య, క్యాబినెట్ సభ్యులు అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు...



# పాదచారుల భద్రతే లక్ష్యంగా స్కైవాక్ నిర్మాణం

- **రాయదుర్గంటీ హబ్ మార్గంలో తొలి దశ స్కైవాక్ నిర్మాణ ప్రతిపాదనలు**
- **సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ఎం.రమేష్ ఐపీఎస్. నేతృత్వంలో అధికారుల బృందం**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త (ఫిబ్రవరి2)...**

సైబరాబాద్ ఐటీ కారిడార్‌లో పాదచారులభద్రతనుమెరుగుపరచడంతో పాటు ట్రాఫిక్ రద్దీని గణనీయంగా తగ్గించాలనే లక్ష్యంతో రాయదుర్గం మెట్రో స్టేషన్ నుంచి టీ హబ్ వరకు తొలి దశ స్కైవాక్ నిర్మాణానికి చర్యలుచేపట్టనున్నారు.

ఈ నేపథ్యంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ఎం.రమేష్,ఐపీఎస్., నేతృత్వంలో అధికారుల బృందం సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించింది.ఈ స్కైవాక్ రాయదుర్గం మెట్రో స్టేషన్ నుంచి ఐకియా ఫ్లైఓవర్,ఐఓసీఎల్ మీదుగా టీ హబ్ వరకు విస్తరించనుంది.ఐటీకంపెనీలు,కార్యాలయాలు అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో పాదచారుల రాకపోకలు ఎక్కువగా ఉండటంతో పాటు ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది. స్కైవాక్ నిర్మాణంతో వాహనాల రాకపోకలు సజావుగా సాగడంతో పాటు పాదచారులు ప్రమాదాలు లేకుండా రహదారి దాటే వీలు కలగనుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే ట్రాఫిక్ రద్దీ సుమారు 30 శాతం వరకు తగ్గే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును ఎస్సీఎస్సీ సహకారంతో వివిధ సంస్థల భాగస్వామ్యంతో చేపట్టనున్నాయి. తొలి దశలో సుమారు 500 మీటర్ల పొడవు గల స్కైవాక్‌ను నిర్మించనున్నారు. అలాగే టీ హబ్ నుంచి మైండ్ స్పేస్ సీ-గేట్ వరకు సుమారు 400 మీటర్ల పొడవైన అండర్‌పాస్ (టన్నెల్) నిర్మాణానికి కూడా ప్రతిపాదనలుసిద్ధంచేస్తున్నారు. ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ (ఐఏఎల్ఏ) ద్వారా తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీఐఐసీ) నుంచి ప్రభుత్వానికి ఈ ప్రతిపాదనలు పంపనున్నారు.భవిష్యత్తులో ఈ స్కైవాక్‌ను ఇతర ప్రాంతాలకు విస్తరించేలా ప్రణాళికలు రూపొందించారు.ఈ పనుల పురోగతిని జీహెచ్ఎంసీ, టీజీఐఐసీ, ఐఏఎల్ఏ ఆధ్వర్యంలో సమన్వయ సమావేశాల ద్వారా క్రమం తప్పకుండా పర్యవేక్షించనున్నారు.సీపీ వెంట కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్ ఐపీఎస్, శేరిలింగంపల్లి ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్,మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి కుమార్,ట్రాఫిక్ ఏడీసీపీ హనుమంతరావు, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, మాదాపూర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ కుమార్, రాయదుర్గం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పవన్, ఎస్సీఎస్సీ సీఈవో నావెద్, రహేజా మైండ్ స్పేస్, సత్వ, దివ్యశ్రీ, ఫీనిక్స్ గ్రూప్ సంస్థల ప్రతినిధులు ఉన్నారు...



# సోషల్ స్టడీస్ టాలెంట్ టెస్ట్‌లో జిల్లా స్థాయి ఘనత

**జనగామ. ఫిబ్రవరి 2(డిడి 9వార్త)**

తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం జనగామ జిల్లా ఆధ్వర్యంలో Dr సుభాష్ నిర్వహించిన సోషల్ స్టడీస్ టాలెంట్ టెస్ట్ లో జనగామ జిల్లాలో కేంద్రములోని ఏకాశీల B.ED కాలేజ్ లో నిర్వహించ బడినది ఇ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా AMO శ్రీనివాస్ మాట్లాడుతూ విధ్యర్థులలో దాగి వున్న ప్రతిభను గుర్తించడానికి టాలెంట్ టెస్టులు ఉపయోగపడుతయి అని ఇ నెల 7 వ తేదీన హైదరాబాద్ లో రాష్ట్ర స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ కు ఎంపిక కావడం జరిగింది అదే విధన్గా జనగామ జిల్లాని మొదటి స్థానం లో ఉంచాలని అందుకు విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించాలని అదేవిందంగా రాబోయి SSC పరీక్షలో అందరూ మంచి GPA ను సాధించి జనగామ జిల్లాను అగ్ర స్థానం లో నిలపాలని కోరారు

ఇనాటి ప్రతిభ పాటవ పోటీలో ఆంగ్ల విభాగంలో

1వ స్థానములో V. నక్షత్ర నర్మెట

2వ స్థానములో G. ప్రవీణ్ మల్లంపల్లి

3వ స్థానములో K. రోహిత్ బచ్చన్నపేట

తెలుగు విభాగంలో

1వ స్థానంలో B.రామ్ చరణ్ శివుని పల్లి

2వ స్థానంలో B. కార్తీక్ లింగాల ఘనపూర్

3వ స్థానంలో K.శిరీష శివునిపల్లి

విజేతలు గా నిలిచన వారికీ సర్టిఫికెట్స్ మరియు నగదు బహుమతి అందజేశారు ఇ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి ఎం. ఝాన్సీలక్ష్మి బాయి, కోశాది కారి ఎం. విజయ్,ధర్మకాంచ ప్రధానోపాధ్యాయులు ఎం. కనకయ్య hm మధుసూదన్. D. వెంకటేశ్వర్లు. బాలు తదితరులు పాల్గొన్నారు







# అశ్వారావుపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ హవా

- .19వ వార్డులో ఇంటింటి ప్రచారంతో ప్రజల మనసు గెలుచుకున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ..
- .భారీ మెజార్టీతో జ్యేష్ట సత్యనారాయణ చౌదరి గెలుపే లక్ష్యం..

**అశ్వరావుపేట: ఫిబ్రవరి 2 (డిడి 9వార్త)**

అశ్వారావుపేట మున్సిపాలిటీలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలు రాజకీయంగా హోరాహోరీగా సాగుతున్న వేళ, కాంగ్రెస్ పార్టీ ప్రచారం రోజురోజుకూ మరింత ఉధృతంగా కొనసాగుతోంది. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ, ఇంటింటి ప్రచారంతో ప్రజల హృదయాలను గెలుచుకుంటూ కాంగ్రెస్ నాయకత్వం ముందుకు సాగుతోంది.

ఈ ఎన్నికల ప్రచారంలో భాగంగా అశ్వారావుపేట మున్సిపాలిటీ 19వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జ్యేష్ట సత్యనారాయణ చౌదరిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలనే సంకల్పంతో అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ గారు విస్తృత స్థాయిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

**ప్రజలతో ముఖాముఖి – సమస్యలపై లోతైన చర్చ**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు ప్రతి వీధి, ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజలతో స్నేహపూర్వకంగా మాట్లాడారు. వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలు, డ్రైనేజీ వ్యవస్థ లోపాలు, రోడ్ల దుస్థితి, వీధి దీపాల లేమి, పారిశుధ్య సమస్యలు, పార్కుల కొరత, పాఠశాలల మౌలిక సదుపాయాల అవసరం వంటి అంశాలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అమలు చేస్తామని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా ప్రజాప్రతినిధులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు.

**కాంగ్రెస్ పార్టీ అంటే ప్రజల పార్టీ**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అనేది పేదల, బడుగు బలహీన వర్గాల, మధ్యతరగతి ప్రజల పార్టీ అని స్పష్టం చేశారు. దేశ స్వాతంత్ర్య పోరాటం నుంచి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం ఎన్నో త్యాగాలు చేసి, అభివృద్ధికి పునాది వేసిందని గుర్తు చేశారు.

అశ్వారావుపేట మున్సిపాలిటీ అభివృద్ధి కావాలంటే అనుభవం ఉన్న పార్టీ, ప్రజలకు దగ్గరగా ఉండే నాయకత్వం అవసరమని అన్నారు. అందుకే ప్రతి వార్డులో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి, మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరాలని ప్రజలను కోరారు.

**సంక్షేమ పథకాలపై విస్తృత అవగాహన**

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నేరుగా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువస్తున్నాయని ఎమ్మెల్యే వివరించారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం చేపట్టిన పథకాలు, రైతులకు భరోసా ఇచ్చే కార్యక్రమాలు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధానాలు, వృద్ధులకు గౌరవంగా పెన్షన్లు అందించే చర్యలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాలు కేవలం పేపర్లకే పరిమితం కాకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు.

**అభ్యర్థి మాటల్లో అభివృద్ధి సంకల్పం**



ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జ్యేష్ట సత్యనారాయణ చౌదరి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి అవకాశం ఇస్తే 19వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. మున్సిపాలిటీ ద్వారా వచ్చే ప్రతి రూపాయిని వార్డు అభివృద్ధికే వినియోగిస్తానని స్పష్టం చేశారు. వార్డులో మెరుగైన రోడ్లు, శాశ్వత డ్రైనేజీ వ్యవస్థ, శుద్ధ తాగునీరు, పారిశుధ్య మెరుగుదల, వీధి దీపాల ఏర్పాటు, పిల్లల కోసం ఆట స్థలాలు, మహిళలకు భద్రత, యువతకు క్రీడా సదుపాయాలు కల్పించడమే తన లక్ష్యమని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే కౌన్సిలర్‌గా పనిచేస్తానని హామీ ఇచ్చారు.

**కాంగ్రెస్ శ్రేణుల సమిష్టి కృషి**

ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు. ప్రతి ఇంట్లో కాంగ్రెస్ పార్టీ విధానాలను వివరిస్తూ, అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని కోరారు. మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎస్సీ-ఎస్టీ విభాగాలు, మైనారిటీ విభాగం నాయకులు సైతం ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రజల నుంచి కాంగ్రెస్ పార్టీకి విశేష ఆదరణ లభిస్తోందని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో

ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, నార్లపాటి రాములు, ముబారక్ బాబా, కోలా లక్ష్మీనారాయణ, పార్థసారథి, జూపల్లి ప్రమోద్, నంద్రు రమేష్, తాడేపల్లి రవి, వెలుపుల సత్యనారాయణ తో పాటు పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ గెలుపుతోనే అశ్వారావుపేట అభివృద్ధి**

# ఇంటర్ పరీక్షల పై సమీకృత సమావేశం లో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

- రంగారెడ్డి జిల్లా లో 200 పరీక్షా కేంద్రాల ద్వారా 84,301 విద్యార్థులు,70,171 పరీక్షలునిర్వహించారు
- పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని,పరీక్షా సమయంలో జిరాక్స్ సెంటర్లో మూసివేయాలి అధికారుల ఆదేశం.

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త (ఫిబ్రవరి2)...**

ఇంటర్ పరీక్షల పై సమీకృత సమావేశం లో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఫిబ్రవరి 25వ తేదీ నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులనుఆదేశించారు,సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనం లోని సమావేశం మందిరంలో ఇంటర్ పరీక్షలపై జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 25వ తేదీ నుండి ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలకు చేపట్టవలసిన పనులను సమన్వయంతో ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఇంటర్మీడియట్ పరీక్షలకు నిర్వహణకు సరైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని, పరీక్ష విధులు నిర్వహించే ప్రతి అధికారి బాధ్యతగా పని చేయాలన్నారు. పరీక్ష కేంద్రాలలో ఎటువంటి తప్పిదాలు జరగకుండా నిర్వహించాలన్నారు. జిల్లాలో 200 పరీక్షా కేంద్రాల ద్వారా 84,301 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు,70,171 మంది రెండవ సంవత్సరం విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని,31ప్రశ్న పత్రాల స్టోరేజ్ పాయింట్లు ఉంటాయని తెలిపారు. పోలీస్ శాఖ వారు పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు నిర్వహించాలని,పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని, పరీక్షా సమయంలో జీరాక్స్ సెంటర్లు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు హాజరయ్యేలా ఆర్టీసీ అధికారులు బస్సులను నడపాలని, పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు,మందులతో మెడికల్ పాయింట్ ఏర్పాటు చేసి సిబ్బంది కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. పరీక్ష కేంద్రాలలో అవసరమైన్ ఫర్నీచర్ ఉండేలా చూడాలని,సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, విద్యుత్ శాఖ అధికారులు పరీక్షా కేంద్రాలలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పోస్టల్ శాఖ వారు జవాబు పత్రాలను సరిగా రిసీవ్ చేసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో అవసరమైన మంచినీరు,ఫాన్స్,టాయిలెట్స్ ఏర్పాట్లు మౌలిక సదుపాయాలు సరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి పరీక్ష కేంద్రంలోసిట్టింగ్ స్క్వాడ్ ను నియమించి పరీక్ష కేంద్రంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంక్యా నాయక్, విద్యాశాఖ అధికారి సుసిందర్ రావు, పోలీస్ అధికారులు, పోస్టల్ శాఖ అధికారులు, ఆర్టీసీ అధికారులు,విద్యుత్ శాఖ అధికారులు,మెడికల్ అధికారులు ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు...

